నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
సోమవారం
16.03.2026

# ఖేడ్ లయన్స్ క్లబ్ కు అవార్డుల పంట సేవ కార్యక్రమాలకు 17అవార్డులు

**నీలగిరి వార్త నారాయణఖేడ్ మార్చి 15 :**

మెదక్ రీజియన్ కాన్ఫరెన్స్ ను రీజన్ చైర్పర్సన్ అనిత సంజీవరెడ్డి ఆధ్వర్యంలో పిట్లంలో ఘనంగా నిర్వహించారు. ఇంటర్నేషనల్ లైన్స్ డైరెక్టర్ గంటమనేని బాబురావు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 14 లయన్స్ క్లబ్ లు పాలుగోనగా అత్యుత్తమ సేవా కార్యక్రమాలు నారాయణఖేడ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 170 సేవా కార్యక్రమాలకు గాను 17 అవార్డులను అందించారు. ఉత్తమ అధ్యక్షులుగా సాయి సంగమేశ్వర్ , జోన్ చైర్మన్ గా రాజ్ కుమార్ కు ఇంటర్నేషనల్ అవార్డును అందించారు. అదేవిధంగా డిస్టిక్ చైర్మన్లు దిగంబర్ పాటిల్, చంద్రశేఖర్ ఆచార్య ఎక్సెన్స్ అవార్డులను అందజేశారు. బెస్ట్ సెక్రెటరీ మల్లేశంకు అవార్డులను కూడా అందజేశారు. అదేవిధంగా శుభారంబ్ 32 కార్యక్రమాలు, తోపాటు మెంటల్ అవేర్నెస్ ఎన్విరాన్మెంటల్ అన్నదానాలు కంటి చికిత్సలు హెల్త్ క్యాన్సర్ రక్తదాన శిబిరాలు పాఠశాలల విద్యాభివృద్ధి స్కూల్ బ్యాగులు, అనాధలకు నిత్యవసర వస్తువులు ఇలా అనేక సేవా కార్యక్రమాలకు కాను అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, శాసనసభ్యులు డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి లైన్స్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ లైన్స్ సభ్యులు 30 మంది పాల్గొన్నారు.



# గ్రామ పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

- లింగంపల్లి గ్రామ సర్పంచ్ శోభ పరమేష్...

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

పారిశుద్ధ్య కార్మికులు గ్రామ పంచాయతీకి అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని లింగంపల్లి సర్పంచ్ శోభపరమేష్ చారి అన్నారు.99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలను గుర్తిస్తూ ఆదివారం లింగంపల్లి గ్రామపంచాయతీలో పంచాయతీ కార్మికులకు సర్పంచ్ వద్ల శోభపరమేష్ చారి ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులతో సంబంధం లేకుండా పరిశుభ్రత కోసం నిరంతరం కష్టపడి పనిచేసే కార్మికులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు.వారు అంకితభావంతో పనిచేస్తేనే గ్రామాలు ఆరోగ్యంగా,పరిశుభ్రంగా ఉంటాయని చెప్పారు.99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామ అభివృద్ధికి, పారిశుధ్య మెరుగుదలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అనంతరం పారిశుధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి, వారి సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటలక్ష్మి,ఉప సర్పంచ్ ప్రవీణకుమార్, వార్డు సభ్యులు గౌతమి,పాండు, మల్లమ్మ,పాండురంగం, పావనిబీమయ్య, గోవింద్ రెడ్డి,తలారి పాండురంగం, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రతీపేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

ప్రతీ పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం ఎల్లకొండ ఇందిరమ్మ హౌసింగ్ కమిటీ సభ్యులు అన్నారు.ఆదివారం నవాబ్ పేట్ మండలంలోని ఎల్లకొండ గ్రామంలో గొల్లగూడెం శిరీష ఇందిరమ్మ ఇంటిని ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పర్మయ్య, త్రివేణి,నాయకులు ప్రకాష్,శ్రీనివాస్,నర్సిములు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజా పాలన ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని చెప్పారు.అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారునికి రూ.5 లక్షలు అందిస్తుందన్నారు.లబ్దిదారులందనూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పరమేష్, జంగయ్య,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# వనస్థలిపురం ఇన్స్పెక్టర్ గా ఎస్ రవిబాబు బాధ్యతలు స్వీకరణ



**వనస్థలిపురం నీలగిరి వార్త (మార్చి 15 ):**

వనస్థలిపురం నూతన ఇన్స్పెక్టర్ గాఎస్. రవిబాబు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. సీఐ రవిబాబు హైదరాబాద్ కమిషనరేట్లో ఎస్సైగా, సైబరాబాద్ కమిషనరేట్ లో సీఐగా పనిచేశారు. మల్కాజిగిరి కమిషనర్ ఆదేశాల మేరకు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిఐ మహేష్ గౌడ్ హైదరాబాద్ కమిషనరేట్ కు బదిలీపై వెళ్లారు.

# తాండూరు నాపరాతి వ్యాపారులను ఆదుకోండి

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని

కలిసిన క్వారీ, స్టోన్ అసోసియేషన్ ప్రతినిధులు

**తాండూరు,మార్చి 15 నీలగిరివార్త :**

నాపరాతి వ్యాపారులను ఆదుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని తాండూరు క్వారీ, స్టోన్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు.ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్ సమక్షంలో క్వారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రవూఫ్ , అసోసియేషన్ల ప్రతినిధులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల లైమ్ స్టోన్ స్లాబ్స్ను మైనర్ మినరల్ నుండి మేజర్ మినరల్గా వర్గీకరించడం వల్ల తెలంగాణ రాష్ట్రంలోని లైమ్ స్టోన్,షాబాద్, నాపారాయి స్లాబ్ క్వారీ లీజ్ హోల్డర్లతో పాటు తాండూరు ప్రాంతంలో వ్యాపారులు ఇబ్బందలు పడుతున్నారని తెలిపారు. గత 40 సంవత్సరాలుగా తాండూరులోని వ్యాపారులు అర ఎకరం నుండి 1 ఎకరం వరకు ఉన్న పట్టా భూముల్లో సంప్రదాయంగా లైమ్ స్టోన్ స్లాబ్ క్వారీలను నిర్వహిస్తూ జీవనోపాధి పొందుతున్నారని వివరించారు.ఈ పరిశ్రమపై సుమారు 20వేల నుంచి 30వేల మంది ప్రజలు ప్రత్యక్షంగా పరోక్షంగా ఆధారపడి జీవిస్తున్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అయితే లైమ్ స్టోన్ స్లాబ్స్ను మెజర్ మినరల్గా వర్గీకరించడం వల్ల చిన్న క్వారీ యజమానులు తీవ్ర పరిపాలనా, సాంకేతిక, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వివరించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనలు ప్రధానంగా పెద్ద స్థాయి గనుల కార్యకలాపాల కోసం రూపొందించబడినవే అని అన్నారు. ఈ విధానం వల్ల చిన్న క్వారీ యజమానులు నష్టపోతున్నారని తెలిపారు. పొరుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో నిర్మాణ అవసరాలకు ఉపయోగించే



షాబాద్, లైమ్ స్టోన్ స్లాబ్స్ను ఇప్పటికీ మైనర్ మినరల్ కేటగిరీలోనే కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. తాండూరు పరిశ్రమను కూడా మైనర్ మినరల్ కేటగిరిలోనే కొనసాగించే విధంగా చూడాలని కోరారు. ఇందుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వంతో చర్చించి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారని అబ్దుల్ రవూఫ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్ సోమాని, మొహమ్మద్ అన్వర్ అహ్మద్, కోశాధికారి మొహమ్మద్ జైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# బాచుపల్లి ప్రణీత్ అంటిలియా లో జరిగిన కూల్చివేత్తలు అన్యాయం

- సిపిఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ నారాయణ.

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కోర్ట్ లో స్టే ఉన్నప్పటికి గ్రీన్ బెల్ట్ లో ఉన్న ప్రాంతాల్లో ముందస్తు అనుమతి లేకుండా చర్యలు తీసుకునే అధికారం ఏ అధికారికి లేదని అలాంటిది నేడు హైడ్రా కూల్చివేయ్యడం చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించడమే సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ నారాయణ గారు నేడు బాచుపల్లి లోని ప్రణీత్ అంటిలియా ను సందర్శించి హైడ్రా చర్యలను నిరసించడం జరిగింది.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు హైడ్రా ఏర్పాటు ను సిపిఐ గా స్వాగతించమని చెరువులను,ప్రభుత్వ భూములను పరిరక్షించడానికి హైడ్రా ను ఏర్పాటు చేస్తే దానికి రంగనాథ్ గారు అధికారిగా ఉంటే సంతోషించమని కానీ నేటి చర్య వల్ల వారికీ మద్దత్తు కోసం పునరాలోచించాల్సిన అవసరం ఉందని గతంలో కూడా కొన్ని అబండాలు వస్తే నమ్మలేదని కానీ నేడు నమ్మాల్సి వస్తుందని ఇప్పటికైన హైడ్రా చర్యలు తీసుకునే ముందు ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. హైడ్రా చర్యల వెనుక రాజకీయ ఒత్తిడిలు,,రియల్ ఎస్టేట్ ప్రభావం కూడా ఉన్నటు స్పష్టంగా కనిపిస్తుందని కాలనీ వాసులకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని భవిష్యత్తులో వారికీ ఎలాంటి నష్టం రాకుండా హైడ్రా చర్యలు ఉండాలని స్పష్టం చేశారు.మూసి సుందరికరణ,చెరువుల పరిరక్షణ మరియు అభివృధి పనులలో మంచి పనులు జరుగుతున్నాయని ప్రజలు భావిస్తున్నారని ఇలాంటి చర్యల వల్ల నీసు హైడ్రా పై చెడు అభిప్రాయం ఏర్పడుతుందని కావున ఇలాంటి చర్య ల పై సిపిఐ గా ప్రతి కార్యక్రమం పై ద్రుష్టి పెట్టాల్సివస్తుందని ఏదో సహాయం చేస్తున్నామని చెప్పి రోడ్డు పేరిట గోడలు కూల్చివేయ్యడం అణగారికరమైన చర్య అని వెంటనే హైడ్రా కమీషనర్ చేసిన తప్పులకు క్షమాపణ లు చెప్పాలని అన్నారు.గత వారం రోజుల నుండి స్ట్రీట్ లైట్స్,డ్రైనేజీ లైన్,ఎలక్ట్రిక్



కేబుల్ ల డిస్టరబన్స్ వల్ల ఇప్పటికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని నేటికైన వారి ఇబ్బందులు తీర్చాలని అన్నారు.కోర్ట్ లో సమస్యను త్వరిగతంగా పరిష్కరించుకోవాలని సమస్య పరిష్కారం కోసం సిపిఐ గా తోడ్పాటు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,మండల కార్యదర్శి స్వామి,కాలనీ ప్రెసిడెంట్ రాజిరెడ్డి కార్యదర్శి వెంకట్ రమణ సిపిఐ బాచుపల్లి సహాయ కార్యదర్శి దస్తగిరి, కోశాధికారి సదానంద్, నాయకులు కృష్ణ,నర్సింహా రెడ్డి,సహదేవ రెడ్డి,శ్రీనివాస్ చారి,భీమేష్, కాలనీ వాసులు కవిత,మైత్రి కుమార్ వంశీ లతో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ లు మత సామరస్యానికి ప్రతీకలు

**అబ్దుల్లాపూర్మెట్ నీలగిరి వార్త**

**(మార్చి 15)**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం స్థాయిలో బి బ్లాక్ కుంట్లూరు లోని జివిస్ ఎస్టేట్ లో శనివారం రాత్రి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సోదర సోదరీమణుల కోసం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి మైనార్టీ సోదరులు భారీ సంఖ్యలో విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొని ,ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న గిఫ్ట్ లను మైనారిటీ సోదరీమణులకు ఆయన చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఏర్పాటు చేసే ఇఫ్తార్లు మతసామరాసానికి ప్రతీకలని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. కులం మతం అనే తారతమ్య భేదాలను కాంగ్రెస్ ప్రభుత్వం చూపించదన్నారు. హిందూ ముస్లింలు సోదరులని వారంతా కలిసి ఉండాలని కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. బీసీలు ఎస్టీలు ఎస్సీలు మైనార్టీలు అందరూ ఒకే కుటుంబ సభ్యులు వలె కలిసి ఉంటూ అన్ని పండుగలను కలిసి జరుపుకోవాలన్నారు. అందరి సహకారంతో ఇఫ్తార్ విందు కార్యక్రమం విజయవంతం అయిందన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపడుతామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగోల్



సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు విద్య విజయేందర్ రెడ్డి, అనుపమ సుప్రసేనారెడ్డి,పసుల రాజేందర్, సిద్ధంకి కృష్ణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ముత్యాల రాజశేఖర్ రావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రైతు సహకార సంఘం చైర్మన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి, టి పి సి సి కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్,మాజీ జెడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్,గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ చారి,చిన్న రావిరాల గ్రామపంచాయతీ సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్, అబ్దుల్లాపూర్మెట్ గ్రామ సర్పంచ్ మందుగుల శ్రీశైలం,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎండాకాలంలో ప్రజలు తస్మాత్ జాగ్రత్త..

- బయటకు వెళ్లే చిన్నారులు కానీ పెద్దలు కానీ గొడుగు లేదా చల్లటి టవల్ కానీ తల పైన వేసుకొని వెళ్లాలి- కలుషిత నిరు. ఆహారంతో వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలి
- నిర్లక్ష్యం చేస్తేనే ప్రాణాలకే. ముప్పు వాటిల్లుతుంది
- రోడ్ల పైన విక్రయించే జ్యూస్లు కూల్ డ్రింక్స్ వంటి తీసుకోకూడదు
- నీలువ పదార్థాలకు దూరంగా ఉండాలంటున్న వైద్యులు ..

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**


వికారాబాద్ జిల్లాలో ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉదయం 9 గంటలకే ఎండ మంట మొదలవుతుంది ప్రజలు ఈ సమయాల్లో ఎండలో ఎక్కువ తిరిగేవారు. వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉంది.కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు తెలిపారు .

వికారాబాద్ జిల్లా నవపేట్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల వైద్య అధికారి. డాక్టర్ రోహిత్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఈ విధంగా తెలిపారు. ముఖ్యంగా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటలు మధ్యలో తగిన జాగ్రత్తలు తప్పక తీసుకోవాలని సూచించారు ముఖ్యంగా. చిన్నపిల్లలు వృద్ధులు వయసు పైబడిన వారు . ఎండలో బయటికి వెళ్లేటప్పుడు గొడుగు గాని టోపీ తెల్లటి వస్త్రాలు కానీ వినియోగించుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రజలు బయటికి వెళ్ళేటప్పుడు వాటర్ తక్కువ మోతాదులో తాగాలని తెలిపారు. నవాబుపేట మండలం గ్రామాలలో కాజా ఉష్ణోగ్రత ప్రకారం 38 డిగ్రీల వరకు ఉండగా రాబోయే రోజులలో 40 నుంచి 42 డిగ్రీలు దాటే అవకాశం ఉన్నందున ప్రజలు బయటికి వెళ్ళేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య అధికారి డాక్టర్ రోహిత్ తెలిపారు.

**ఎండాకాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు...**

వేసవికాలంలో ఎండలు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది కాబట్టి. ప్రజలు త్రాగే నీరు కలుషితమయ్యే అవకాశాలు ఎక్కువ ఉంటాయి. ఆహారం కూడా త్వరగా పాడైపోతుంది. వేడి వాతావరణం లో ఉండే.

**(సాల్మనెల్లా), (షిజెల్లా)(ఈ కొలి).**




బ్యాక్టీరియా. విజృంభిస్తాయి కలుషిత నీరు.మరింతగా లభిస్తాయి వండి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలలో ఈగల ద్వార కూడా బ్యాక్టీరియా వ్యాపించి జరుగు తుంది. కాబట్టి. వంటి వైరల్ ఇన్ఫెక్షన్లు కూడా కలుషిత నీటి ద్వారా విజృంభిస్తాయి. పోషకాహారముల్లో లోపం ఉన్న పిల్లల్లో వాంతులు విరోచనాలు ఎక్కువైనపుడు సరైన సమయంలో చికిత్స అందించకపోతే ప్రాణాపాయం సంభవిస్తుందని వైద్యులు హెచ్చరించారు...

**ఎండాకాలంలో ప్రజలకు వడదెబ్బ ముప్పు...**

ఎండలు పెరుగుతున్న కొద్దీ వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉంటుంది. కాబట్టి వేడిమీ వల్ల శరీరంలో ఉష్ణోగ్రత నియంత్రించే వ్యవస్థ దెబ్బతింటుంది. శరీరంలో ఉండే వేడిని చెమట రూపంలో బయటకు పంపించే మార్గాలు మూసుకుపోతాయి . దీని ఫలితంగా శరీరంలో వేడి అంతకంతలా పెరిగి కుప్పకూలిపోతారు. ఇది అత్యవసరంగా వైద్య చికిత్స అంజించాల్సిన పరిస్థితి.మండువేసవిలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్న కుప్పకూలికి పోయే ప్రమాదం ఉంటుందని వైద్యులు



తెలిపారు. ముఖ్యంగా ఐదేళ్లలో పిల్లలు 65 ఏళ్ల పైబడిన వృద్ధులు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు వేడికి దగ్గరగా పనిచేసేవారు.ఆరోగ్య సంరక్షణ విషయంలో తప్పనిసరిగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య అధికారులు సూచిస్తున్నారు.

**ఎండాకాలంలో ప్రజలకు ఎప్పుడు ప్రమాదం జరుగుతుందంటే...**

. జ్వరం 101 డిగ్రీల కంటే ఎక్కువగా రావడం
. ఐదారు గంటలసేపు మూత్ర విసర్జన నిలిచిపోవడం
. కళ్ళు కళ్ళు తిరగడం
. నాలుక తడారిపోవడం
. ఏడ్చిన కన్నీరు రాకపోవడం.
. ఇవన్నీ ఒంట్లో నుంచి నీరు గణనీయంగా తగ్గిపోయిందని చెప్పే సంకేతాలు

**కలుషిత నీరు ఆహారం ద్వారా వచ్చే వ్యాధులు**

నీళ్ల విరోచనాలు డయోరియా జిగుట విరోచనాలు. డి సెంట్రింగ్
అతిసారం కామెర్లు టైఫాయిడ్
అమీబియాసిస్
వడదెబ్బ తాకినప్పుడు ..
వెంటనే నీడ పట్టణ చలన ప్రదర్శనలోకి చేర్చాలి



దుస్తులు వీపి.గాలి బాగా ఆడ ప్రదేశంలో ఉంచాలి..

నొప్పి మాత్రలు పారాసెటమాల్ వంటి ఔషధాలు వల్ల వడదెబ్బ గురైన వారిలో ఆరోగ్య మరింత ప్రమాదకరంగా మారుతుంది.

అందువల్ల ఎట్టి పరిస్థితుల్లో జ్వరం తగ్గించే మాత్రలు ఇవ్వద్దు..

ఎండాకాలంలో సాధ్యమైనంతవరకు వేడిగా తాజాగా వండిన హారాన్ని తినడమే మేలు..

పండ్లు కూరగాయలు ముక్కలుగా చేసుకుని అప్పటికప్పుడు కోసుకొని తినాలి. ఫ్లోరినేషన్ చేసినా లేదా కాచి వడపోసిన నీటిని తాగాలి. ఆహార పదార్థాలపై ఈగలు వాడకుండా మూతలు పెట్టాలి. వాంతులు విరోచనాలు అవుతున్నప్పుడు ఓ ఆర్ ఎస్ ఎస్ ద్రవాన్ని ఉప్పు చక్కెర కలిపిన నీళ్లు మజ్జిగ వంటివి తాగించాలి. ఎండలో వెళ్లేటప్పుడు సూర్యకిరణాలు నేరుగా పడకుండా తలపై టోపీ గాని దళసరి వస్త్రాంగాన్ని ధరించాలి. ఇంట్లో కూడా చల్లని వాతావరణం ఉండేలా చూసుకోవాలి. రక్తపోటు మధుమేహం ఉన్నవారు వాడే మందుల వల్ల కొన్ని రోగాల లవణాలు చెమట రూపంలో బయటకు వెళ్లితాయి.వీరు త్వరగా వడదెబ్బ పాడిన పడే అవకాశం ఉందన్న జాగ్రత్త వహించాలి.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లా పూర్ నియోజక వర్గంలోని మహదేవపురం డివిజన్లలో ఉన్నటువంటి ( కైసర్ నగర్) లో మహమ్మద్ తౌసిప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ వేడుకల్లో భాగంగా ఈరోజు స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లికూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇఫ్తార్ అనేది కేవలం ఉపవాస విరమణ మాత్రమే కాదని స్నేహం, ఐక్యత సోదర భావానికి చిహ్నం అని శాంతి సామరస్యానికి ప్రతిక సమాజంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని కోరారు..అదేవిధంగా మైనార్టీ సోదరులందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు...అనంతరం మైనారిటీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థన చేసి ఉపవాస దీక్ష విరమణ లో పాల్గొన్నారు...ఈ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన మహమ్మద్ తౌసిప్ ను శ్రీనివాస్ గౌడ్ గారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు ముస్లిం మైనార్టీ సోదరులు అందుకే సంఖ్యలో పాల్గొన్నారు.



## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నేషనల్ అవార్డు అందుకున్న మహా ఎమ్మార్పీఎస్ మీడియ ఇంచార్జ్ రాగాల ఆనంద్ కుమార్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ నేషనల్ అవార్డు 2025 సంవత్సరంకు గాను మహా ఎమ్మార్పీఎస్ మీడియ ఇంచార్జ్ రాగాల ఆనంద్ కుమార్ మాదిగ ఎంపిక కావడం జరిగింది. అందులో భాగంగానే తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగింది. రాగల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జీవన్ రామ్ నేషనల్ అవార్డు నన్ను రికమెండ్ చేసిన మహా ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్యపాగ నర్సింగ్ రావు మాదిగ కి ధన్యవాదాలు తెలియజేశారు.



## రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

**సుల్తానాబాద్ మార్చి-15 నీలగిరి వార్త**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని మార్కండేయ కాలనీకి వరకు నూతనంగా ఒక కోటి ఇరవై లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను ఆదివారం చింతకుంట విజయ రమణారావు పరిశీలించడం జరిగింది. బీటీ రోడ్డు నిర్మాణ పనులను మూలమలుపు వద్ద ప్రమాదకరంగా ఉన్న రోడ్డు విషయం ఎమ్మెల్యే స్థానిక కౌన్సిలర్ చింతల రాజు తెలుపగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు బీటీ రోడ్డును పరిశీలించి ఆ ప్రమాదకరంగా ఉన్న అటువంటి రోడ్డును సరి అయిన క్రమంలో నిర్మించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మిను పాల ప్రకాష్ రావు మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ ఊట్ల వరప్రసాద్, సాయిరి మహేందర్ దాన్నాయక్ దామోదర్, గాదాసు రవి, వేగోళం అబ్బయ్య గౌడ్, ఈర్ల శేఖర్ చిలుక రాజేశం, బత్తుల దామోదర్,అసంపల్లి కనకయ్య బోదాస్ పోచయ్య, పర్వతం దేవయ్య, చెన్నూరు రవి, పల్లె వంశీ, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు..





## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ముగిసిన శిక్షణ తరగతులు!!

**నీలగిరి వార్త వనపర్తి జిల్లా ప్రతినిధి!!**



వనపర్తి జిల్లా కేంద్రంలోని నర్సింగాయపల్లి శివారు ప్రైవేటు మండపంలో బీజేపీ వనపర్తి జిల్లా లోని వనపర్తి పట్టణం, వనపర్తి రూరల్, గోపాల్పేట మండలాల శిక్షణ శిబిరాలు తేదీ 14.03.2026 శనివారం సాయంకాలం 4:00 గంటలకు ప్రారంభించుకొని తేదీ 15.04. 2026 సాయంత్రం 4:00 గంటలకు 24 గంటల పాటు మండల శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరిగింది.!! శనివారం సాయంత్రం బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షురాలు, సీనియర్ నాయకురాలు శ్రీమతి సుమిత్రమ్మ ప్రశిక్షణ కమిటీ జిల్లా కన్వీనర్ పెద్దిరాజు బీజేపీ జెండా ఆవిష్కరించగా ఆవిష్కరించినా అనంతరం మూడు కాలాంశాలలో సైద్ధాంతిక భూమిక, బిజెపి చరిత్ర వికాసం, బీజేపీ కార్య పద్ధతి సెషన్లు పూర్తిచేసుకుని శిక్షణలో పాల్గొన్న జిల్లా మండల రాష్ట్ర నాయకులు వేదిక దగ్గరనే రాత్రి బస చేయడం జరిగింది. ఈరోజు ఉదయం ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం మాట్లాడుతూ బీజేపీ జాతీయ పార్టీ ఆదేశం మేరకు జాతీయస్థాయి నుండి పోలింగ్ బూత్ స్థాయి వరకు ప్రతి రెండేళ్లకు ఒకసారి శిక్షణా శిబిరాలు నిర్వహించుకోవడం జరుగుతుందని అందులో భాగంగానే ఈరోజు వనపర్తి జిల్లాలోని మూడు మండలాల శిక్షణ శిబిరాలు నడుస్తున్నాయని కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతం స్థానిక సమస్యలపై ఆందోళన కార్యక్రమాల నిర్వహణ తదితరాలపై పూర్తిగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈరోజు నాలుగు కాలాంశాలు బిజెపి పార్టీ విస్తరణ పోలింగ్ బూత్ లో చేయాల్సిన కార్యక్రమాలు సోషల్ మీడియా ఏఐ నమో యాప్ అంత్యోదయ స్ఫూర్తి ద్వారా కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని స్థానిక సమస్యలపై రాబోయే కాలంలో చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలు ఏ విధంగా నిర్వహించాలని తెలియజేయడం తదనంతరం సమారోప్ ద్వారా శిక్షణ శిబిరాన్ని ముగించడం జరిగిందని తెలియజేశారు. శిక్షణ తరగతులలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ ప్రశిక్షణ కమిటీ జిల్లా కన్వీనర్ పెద్దిరాజు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి సబ్బిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం కేతూరి బుడ్డన్న జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ వారణాసి కల్పన కౌన్సిలర్లు విజయసాగర్ శ్రీమతి నిర్మల నారాయణ పి అలివేలమ్మ జి కవిత సుగురు లక్ష్మి మండల అధ్యక్షులు సంద వెంకటేష్ రాజశేఖర్ గౌడ్, తిరుపతిరెడ్డి జిల్లా పదాధికారులు బండారు కుమారస్వామి శ్రీమతి పద్మమ్మ వాసెట్టి శ్రీనివాసులు మని వర్ధన్ సాగర్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు అరవింద్ రెడ్డి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గంధం ప్రవీణ్ కదిరే మధు అరవింద్ నవీన్ సుదర్శన్ రామన్ గౌడ్ నరసింహ తదితరులు పాల్గొనడం జరిగింది.


## తాండూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా కోట మురళీకృష్ణ

**తాండూరు, మార్చి 15 నీలగిరి వార్త :**

తాండూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా కోట మురళీకృష్ణ ఎన్నికయ్యారు. ఆదివారం తాండూరులో హోరా హోరీగా ఎన్నికలు జరిగాయి.2026-28సంవత్సరానికి ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు జరిగాయి. అధ్యక్ష పదవుల కోసం కోట మురళీకృష్ణ, కోడూరు వినోద్ కుమార్ ప్యానల్లు పోటీ పడగా అధ్యక్షులుగా మురళీ కృష్ణ గెలుపొందారు. కోట మురళీకృష్ణ ప్యానల్లో ప్రధాన కార్యదర్శిగా కోట్రిక కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా గుబ్బ యాదయ్య లు గెలుపొందారు. కోడూరు వినోద్ కుమార్ ప్యానల్లో సహాయ కార్యదర్శిగా గుముడాల గౌరీ శంకర్, కోశాధికారిగా అయిత విజయ్కుమార్లు ఎన్నికయ్యారు.




కోట మురళీకృష్ణ అధ్యక్షులు


గుబ్బ యాదయ్య


కోట్రిక కిరణ్కుమార్


గుముడాల గౌరీ శంకర్


అయిత విజయ్ కుమార్

# రవికుమార్ఆధ్వర్యంలో రానున్న కార్పొరేటర్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలలో విజయంసాధిస్తాం

## - కైతాపురం జితేందర్ బీజేపీ అధ్యక్షులు హఫీజ్ పేట్ డివిజన్,

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవి కుమార్ యాదవ్ బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి గా నియమితులైన సందర్భంగా,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో మసీద్ బండ బీజేపీ కార్యాలయంలో వారిని హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలపడం జరిగింది,ఈ సందర్భంగా హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే , బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మారబోయిన రవి కుమార్ యాదవ్ నాయకత్వంలో రానున్న కార్పొరేటర్ ఎన్నికల్లో అసెంబ్లీలో అత్యధిక కార్పొరేటర్ స్థానాలలో విజయం సాధిస్తాం, బీజేపీ తిరుగులేని శక్తిగా అవతరించి, అవినీతి కాంగ్రెస్ , బీఆర్ఎస్ పాలనను అడ్డుకుంటాం అని అన్నారు,ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యుడు కలివేముల మనోహర్ , హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు శ్రీధర్ రావు , బీజేపీ జిల్లా గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్ , హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు , హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్ , హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ కార్యదర్శి రాజు యాదవ్ , సుబ్బారావు , హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నాయకులు మోహన్ ముదిరాజ్ , రవి ముదిరాజ్ , గంగుల అశోక్ నాయి , రాజ్ కుమార్ , హఫీజ్ పేట్ డివిజన్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బాలరాజు, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నాయకులు నరసింహ , మల్లేష్ , రాజేష్ , గిరీ లు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ చే పలు కాలనీలలో రంజాన్ తోఫా పంపిణీ

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

ఆదివారం రోజు రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని మియాపూర్ డివిజన్ పరిధిలోని సాయి జ్యోతి నగర్ కాలనీ, ఎం.ఎ నగర్ కాలనీ, స్టాలిన్ నగర్ కాలనీ, మక్త మహబూబ్ పెట్ విలేజ్ లో గల మసీదుల వద్ద జరిగిన రంజాన్ తోఫా కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి ఏమ్ ఎల్ ఏ, పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, మియాపూర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో హైదర్నగర్ మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ శ్రీ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ లతో పాటు మియాపూర్ డివిజన్ నాయకులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మరియు ప్రసాద్స్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, దోప్పలపూడి వినోద్ చౌదరి ,శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము, యశ్వంత్ లో పాల్గొన్నారు.




# నారే గూడెం గ్రామంలో కాన్షిరాం జయంతిని ఘనంగా జరుపుకున్నారు

## - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా నవాబు పేట్ మండలం**

మాన్యశ్రీ కాన్షిరాం 1934 మార్చి 15వ తారీకున పంజాబ్ రాష్ట్రం లోని రోపర్ జిల్లాలో కవాసాపూర్ గ్రామంలో సిక్కు రామ దాస్య చమ్మర్ కులంలో శ్రీ తేల్ సింగ్ , మిషన్ కౌర్ పుణ్య దాంపతులకు జన్మించారు. అనేక సంవత్సరాలుగా మానవ హక్కులకు దూరంగా ఉంచబడిన పీడిత జనులను విముక్తి చేయడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన జీవితం చివరి వరకు కృషి చేస్తే ఆయన వారసత్వాన్ని అందిపించుకొని మరణించేవరకు అందుకోసం పోరాడిన గొప్ప యోధుడు కాన్సిరాం పీడిత జనుల పాలకులుగా చూడాలనుకున్న అంబేద్కర్ కలలను నిజం చేసినవాడు కాంచిరామ్ 1959లో పూణేలోని సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిలటరీ ఎక్స్ క్లోజివ్స్ సంస్థలో పరిశోధన అధికారికంగా నియమితులయ్యారు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో. అదేవిధంగా కాన్సిరాం జయంతిని పురస్కరించుకొని పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది అలాగే ఈరోజు నుండి మహనీయుల జయంతి ఉత్సవాల భాగంగా భీమ్ దీక్షలు ప్రారంభించడం జరుగుతుందని అందులో భాగంగా మొదటి రోజు పూలమాలలు వేయడం కార్యక్రమాన్ని మొదలు పెట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో. గ్రామ సర్పంచ్ భర్త దీపిక దశరథ్ , దళిత రత్న అవార్డు గ్రహీత శివరాజ్, మాజీ సర్పంచ్ పరమయ్య, శివకుమార్, ఈశ్వర్, దేవ్ కుమార్, హనుమయ్య, రత్నం, శేఖర్ రెడ్డి, భీమ్ రావు, జి కృష్ణ, ఆర్ శంకరయ్య, పి దేవయ్య, ఎం శ్రీనివాస్, వై బిక్షపతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో ఘనంగా మహిళాదినోత్సవ వేడుకలు..

## - ఉచితఅంబులెన్స్ సేవలను ప్రారంభించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్..






**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మియాపూర్ డివిజన్ పరిధిలో అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు, పురుషోత్తం ఆధ్వర్యంలో మహిళల కోసం విశేష కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గత 15 రోజులుగా మియాపూర్ పరిధిలోని వివిధ కాలనీలలో మహిళల కోసం వినోదాత్మక గేమ్స్ , ప్రతిభా పోటీలు నిర్వహించి మహిళలలోని ప్రతిభను వెలికితీయడానికి ప్రత్యేక ప్రయత్నం చేశారు.ఈ పోటీలలో విజేతలకు మొత్తం 24 మొదటి బహుమతులు (ప్రతి ఒక్కరికీ రూ.5,000 విలువైన బహుమతి) మరియు 24 రెండవ బహుమతులు (ప్రతి ఒక్కరికీ రూ.3,000 విలువైన బహుమతి) అందజేశారు. అదనంగా పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహకంగా చీరలను పార్టిసిపేషన్ గిఫ్టులుగా 800 వందలు మందికి అందజేసారు.మహిళ మహారాణి మహిళ సంకల్పిస్తే ఏదైనా సాధ్యం అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం మియాపూర్‌లోని ప్రగతి ఎంక్లేవ్ కమ్యూనిటీ హాల్ లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యంత వైభవంగా జరిగింది. కార్యక్రమంలో బహుమతి ప్రదానోత్సవం మరియు విందు కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఇదే సందర్భంగా మియాపూర్ ప్రాంత ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఉచిత అంబులెన్స్ సేవలను ప్రారంభించారు. ఈ సేవను హైడ్రా కమిషనర్ రంగనాథ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైడ్రా కమిషనర్ రంగనాథ్, ప్రిన్సిపల్ కమిషనర్ ఇన్కమ్ ట్యాక్స్ కె మధుసూదన్,అర్జున అవార్డు గ్రహీత జీవంజీ దీప్తి, డాక్టర్ జె బి రావు మియాపూర్ లా అండ్ ఆర్డర్ ఎస్.ఐ వెంకటేష్, కిమ్స్ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ కావ్య ప్రియ,మియాపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రిన్సిపాల్ వసుంధర, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్ బోయిని మహేష్ యాదవ్, నిమ్మల రామకృష్ణ గౌడ్,మోహన్ ముదిరాజ్,మువ్వ సత్యనారాయణ, పురుషోత్తం యాదవ్, ఓం ప్రకాష్, కృష్ణ పటేల్,డిఎస్ ఆర్ కె ప్రసాద్, బాబ్జి, సుధీర్,వినయ్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్,తదితర ప్రముఖులు ఏ ఆర్ పి టీం సబ్యులు, అట్టేపల్లి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.దాదాపు 1300 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, మహిళలు సమాజ అభివృద్ధికి పునాది, మహిళ సాధికారతే దేశ అభివృద్ధికి మార్గం అని తెలిపారు. ఇంత భారీ స్థాయిలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొంటూ, పాల్గొన్న ప్రతి మహిళకు ధన్యవాదాలు తెలియజేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

**కూకట్ పల్లి నీలగిరి వార్త..**

ఆది వారం రోజు కేపిహెచ్బి కాలనీ సిక్స్ పేస్ సీనియర్ సిటిజన్ బిల్డింగ్ నందు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇనిస్ట్యూట్ వారి సౌజన్యంతో కెపిహెచ్బి కాలనీ కీర్తిశేషులు మందలపు రోజారాణి జ్ఞాపకార్థం రోజారాణి భర్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ శిబిరానికి సుమారుగా 300 మంది స్త్రీ పురుషులు పాల్గొని స్క్రీనింగ్ చేయించుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ మందలపు సాయిబాబు చౌదరి గత ఒకటిన్నర సంవత్సరంగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇనిస్ట్యూట్ వారి సహకారంతో కేపీహెచ్బీ కాలనీ పరిసర ప్రాంతాల్లో ఎన్నో మెడికల్ క్యాంప్ నిర్వహించారని ప్రజా ఆరోగ్య విషయంలో ప్రజా సమస్యలపై చురుకైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు క్యాన్సర్ మహమ్మారి పెద్ద ఎత్తున విరుచుకుపడుతుందని దానిని అరికట్టాలంటే ప్రాథమికంగా క్యాన్సర్ క్లీనింగ్ ద్వారా తెలుసుకొని తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు రాబోయే రోజుల్లో కూకట్పల్లి నియోజకవర్గం అంతట బసవతారకం ట్రస్ట్ వారి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు చేయించే విధంగా చర్యలు తీసుకుంటారని తెలియజేశారు, ఈ సందర్భంగా సాయిబాబు చౌదరి మాట్లాడుతూ క్యాన్సర్ మహమ్మారి పెరుగుతుందని ,మారుతున్న మన జీవన విధానాల వల్ల ప్లాస్టిక్ మన జీవితంలో భాగం అయినందువల్ల క్యాన్సర్ మహమ్మారి కోరలు చాస్తుందని, దానిని నివారించాలి అంటే స్క్రీనింగ్ ద్వారా మనం ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలని ఒకవేళ క్యాన్సర్ లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే డాక్టర్ సూచనల మేరకు మందులు వాడితే తగ్గిపోతుందని అంతేకాకుండా, క్యాన్సర్ రాకుండా 15 సంవత్సరాల వయసు నుంచి 35 సంవత్సరాల వయసు వరకు ప్రివెంటు వ్యాక్సిన్స్ ఉన్నాయని అవి వేయించుకోవడం ద్వారా గా క్యాన్సర్ రాకుండా అరికట్టవచ్చని ప్రతి వ్యక్తి అవేర్నెస్ ద్వారా క్యాన్సర్ని అరికట్టవచ్చని సాయిబాబా చౌదరి తెలియజేశారు కార్యక్రమంలో సిక్స్ ఫ్లేస్ సీనియర్ సిటిజన్ ప్రెసిడెంట్ శివ శంకర్ రెడ్డి , సుబ్బరాజు, లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ సాయిబాబా చౌదరి సమాజ హితమైన కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. ఎల్లవేళలా ప్రజల్లో తిరుగుతూ ప్రజా సమస్యలపై పోరాడుతున్నారని కొనియాడారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు విజయ్ కుమార్ చౌదరి, రామారావు, కోటేశ్వరరావు, అప్పారావు, సాంబశివారెడ్డి, భానుమతి , తిరుమలమ్మ, రామకృష్ణ, బివి సుబ్బరాజు, పి ఎస్ బోస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాలి బాలాజీ, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు,కాజా నవీన్, చిలుకూరి గోవిందరాజు, రామ్, గంగాధర్, దత్తు, నైన్ యాడ్స్ లక్ష్మణ్, లెక్చరర్ శ్రీనివాస్, జయప్రకాష్, శ్రీనివాస్, సత్యనారాయణ, శ్రీనాథ్, తేజ, తదితరులు పాల్గొన్నారు.



# నవాబుపేట మండల కేంద్రంలోని పలు పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం

## - మండల అధికారులు ప్రజా ప్రతినిధులు...

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్**

గ్రామ ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని పరిపాలన అందించా ల్సిన పంచాయతీలే పారిశుధ్యం విషయంలో పట్టీపట్ట నట్లు వ్యవహరిస్తున్నాయి. పారిశు ధ్య నిర్వహణ కోసం గ్రామ పంచాయతీ జనరల్ ఫండ్ నిధుల నుంచి ఖర్చు చూపుతున్నా పరిశుభ్రత కానరావడం లేదు. పరిపాలన అధికారులు, ప్రజాప్రతి నిధులు నిధులు, కాసులు కురి పించే కాంట్రాక్టు పనుల వైపు మొగ్గుచూపు తుండడంతో గ్రామాల్లో ప్రజల కనీస అవసరాలు తీర్చేవారే కరువ య్యారు. చివరికి ప్రజారోగ్యానికి చేటు తెచ్చే అపరిశు ధ్యాన్ని తొలగించేవారు కరువయ్యారు. స్వచ్ఛమైన గాలి, నీరు, పచ్చని పంట పొలాలు, చుట్టూ నీటి వసతితో ఎంతో ఆహ్లాదకరమైన ఆరోగ్యక రమైన వాతావరణంతో కళకళలాడుతూ సస్యశామలంగా ఉండే గ్రామాల్లో ప్రస్తు తం అపరిశుధ్యంతో కొట్టుమిట్టాడు తున్నాయి. మండలం లోని పలు , గ్రామాలలో ప్రస్తుతం అపరిశుధ్యం నెలకొంది. గ్రామ శివారు ప్రధాన ఏడవ వార్డులో మోరీలు స్వాగతం పలుకుతూ పరిసర నిర్వాసితు లకు ఇబ్బందిగా మారుతున్నాయి. పంచాయతీల్లో సైతం ప్రభుత్వం పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేప డుతున్నా ప్రజల్లో అవగాహన లోపానికి సిబ్బంది నిర్లక్ష్యం తోడై సమస్య తీరడం లేదు. గ్రామంలో పలు వీధుల్లో గల చేతిపంపుల చుట్టూ ఉండే పరిశుభ్రత సమస్య చెప్పవలసినవి కావని తీవ్ర అపరిశుధ్యం మధ్య నీటిని పట్టుకోవాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతున్నా యని, దీని వల్ల రోగాల బారిన పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన చేస్తున్నారు. అడుగడుగునా డ్రైనే జీలు చెత్తతో నిండి ఉన్నాయి. పలు వీధుల్లో నెలల తర బడి పోగుబడి ఉన్న చెత్తకుప్పలు దర్శనమి స్తున్నాయి. పరిస్థితికి తగ్గట్టుగా గ్రామాల్లో ఎక్కడ చూసినా కనీసం బ్లీచింగ్ చల్లిన దాఖలాలు కానరావడం లేదు. ఈ సమ స్యలు పరిష్కరించడానికి పంచాయతీ అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ దృష్టి సారించకపోవడం దురదృ ష్టకరమైన విషయం. గ్రామంలో పారిశుధ్యం గురించి మండల స్థాయి అధికారులు కూడా పట్టించుకోకపోవ డమే ఈ పరిస్థితికి కారణమని గ్రామస్తులు ఆరోపి స్తున్నారు. గ్రామంలో పారిశుధ్యం గురించి పట్టించుకో వాల్సిన అధికారులు మచ్చుకైనా పట్టించుకున్న సంఘట నలు లేవని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధు లు పారిశుధ్యంపై దృష్టి సారించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.



# శ్రీశ్రీశ్రీ కోటగుట్ట పెద్దమ్మతల్లి బోనాలు మరియు జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని గాజులరామారం డివిజన్ పరిధిలోని చింతల్ చెరువు వద్ద వెలిసిన కోట గుట్ట శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి బోనాలు మరియు జాతర మహోత్సవం కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఈరోజు ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ హాజరయ్యి పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ కోటగుట్ట పెద్దమ్మ తల్లి ఆశీస్సులు కృపా కటాక్షాలు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు...అనంతరం రోడా మేస్త్రి నగర్ డివిజన్ పరిధిలో గల (శ్రీరామ్ నగర్) లో ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ పోచమ్మ కళ్యాణం సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ గారిని శాలువాతో సత్కరించి ఆ అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు...



# సూర్యాపేట మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాము

- సూర్యాపేట ప్రజలు మార్పును చూస్తారు... పట్టణంలో పచ్చదనం, పరిశుభ్రత కు ప్రాధాన్యత ఇస్తాము
- పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణ చేస్తాము....
- బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు చేపడుతాము...
- మహిళలను వేధించిన, ఈవ్ టీజింగ్ కు పాల్పడిన కఠిన చర్యలు తప్పవు...
- దశల వారి గా ప్రతి వార్డును అభివృద్ధి చేస్తాము....
- ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అమలు చేస్తామని ఆయన చెప్పారు. ఆదివారం నాడు సూర్యాపేట పట్టణంలోని 36 వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో జరిగిన ఉప్పలమ్మ తల్లి పూజా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, వార్డు కౌన్సిలర్ ఫరూక్, కౌన్సిలర్ లు కొండపల్లి దిలీప్ రెడ్డి, కొణతం రాజేష్ లు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలోని ప్రతి వార్డులో క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని వార్డు ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజాపాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమంలో వార్డులలో పచ్చదనం, పరిశుభ్రత కు ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన చెప్పారు. పట్టణం ప్రశాంతంగా ఉంటేనే ప్రజలు జీవించడానికి ఇష్టపడతారని, అటువంటి





పరిస్థితులను సూర్యాపేటలో కల్పిస్తామని ఆయన చెప్పారు. సూర్యాపేట లో శాంతి భద్రతల పరిస్థితి పై దృష్టి సారించామని, పట్టణంలో ఎక్కడైనా బహిరంగంగా మద్యం సేవించిన, గంజాయి బ్యాచులు తిరిగిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలో మహిళలను వేధించిన, ఈవ్ టీజింగ్ వంటి చర్యలకు పాల్పడిన అటువంటి వారిపై చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. సూర్యాపేటలో పార్కుల అభివృద్ధికి 20 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరినట్లు ఆయన తెలిపారు. వార్డు కౌన్సిలర్ మరియు కాలనీవాసులు కోరినట్లు కాలనీని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి వార్డులో సమస్యల పరిష్కారం చేస్తామని, దశలవారీగా వార్డుల అభివృద్ధి చేస్తామని చెప్పారు. సూర్యాపేటలో డ్రైనేజీ తవ్వకాలు వల్ల రోడ్డు దెబ్బతిన్న మాట వాస్తవమేనని, రోడ్ల పరిస్థితిని మార్చటానికి ఎల్లవేళలా కృషి చేస్తామని చెప్పారు. సామూహిక ఉత్సవాలు చేసుకోవడం వల్ల ప్రజలలో ఐకమత్యం పెరుగుతుందని, కులాలకు మతి మతాలకు అతీతంగా పండగలు జరుపుకునే సంస్కృతి సూర్యాపేటలో ఉందని ఆయన అన్నారు. కాలనీలో రిటైర్ అయిన వారిని సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు వల్లెంల శేఖర్, నెమ్మది వెంకటేశ్వర్లు, రమేష్ నాయుడు, రేపాల శ్రీనివాస్, పెద్ద సంఖ్యలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు

# రామరాజు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి పార్టీ శ్రేణులు

**కూకట్ పల్లి నీలగిరి వార్త**

ఆల్విన్ కాలనీ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకుడు, రంగారెడ్డి జిల్లా బీజేపీ మాజీ ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజు పుట్టినరోజు సందర్భంగా ఆదివారం రోజు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు రామరాజు ని శాలువాతో సన్మానించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, అల్లూరి రామరాజు ఎన్నో సంవత్సరాలుగా బీజేపీ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ పార్టీకి అంకితభావంతో సేవలు అందిస్తున్న నిబద్ధత గల నాయకుడని తెలిపారు. పార్టీ బలోపేతం కోసం ఆయన చేసిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజా సేవలో ముందుండి పార్టీకి మరింత బలాన్ని చేకూర్చాలని ఆకాంక్షిస్తూ, ఆయనకు ఆయురారోగ్యాలతో నిండిన దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు.



# జిల్లేపల్లి పారిశుద్ధ కార్మికులను సన్మానించిన సర్పంచ్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండలంలోని జిల్లేపల్లి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులైన గొట్టే సైదులు, గొట్టే రాజులను సర్పంచ్ గొట్టే లక్ష్మీ ప్రసన్న యాదయ్య ఆదివారం శాలువతో ఘనంగా సన్మానించారు. ప్రజా ప్రభుత్వం ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులను సన్మానించుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. గ్రామ అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల సైతం పాత్ర వహిస్తారని తెలిపారు. గ్రామాన్ని పారిశుద్ధ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దడం కోసం ప్రజలు సహకరించాలని తెలిపారు. అందులో భాగంగా వారిని శాలువాతో సన్మానించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కవిత, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# 17వ , వార్డు మంచినీటి ట్యాంక్ ను శుభ్రపరిచిన కౌన్సిలర్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని 17వ, వార్డులోని సంతోషమాత కాలనీ సంజయ్ కాలనీ ప్రజలకు ప్రతినిత్యం మంచినీరు అందించే సంజయ్ కాలనీలో గల వాటర్ ట్యాంక్ గత కొన్ని సంవత్సరాలుగా శుభ్రం చేయకపోవడంతో నేరుగా రంగంలోకి దిగిన 17వ , వార్డు కౌన్సిలర్ పొట్ట మధు మున్సిపల్ కమిషనర్ చైర్ పర్సన్ ని సంప్రదించి ఆదివారం ట్యాంక్ శుభ్రపరిచారు .ఈ సందర్భంగా ఆయన స్వయంగా ట్యాంకు లోపటికి వెళ్లి పరిశీలించి తగు సూచనలు చేస్తూ శుభ్రపరచాలి. ఈ సందర్భంగా కాలనీ వార్డు ప్రజలు కౌన్సిలర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.



# సాన్ ఫోర్ట్ ప్లే స్కూల్ ని ప్రారంభించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

లికుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ 295 డివిజన్ లోని డిపీఎస్ స్కూల్ మార్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాన్ ఫోర్ట్ ప్లే స్కూల్ ను మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లే స్కూల్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ప్లే స్కూల్ అంటే ఇటుకలు మరియు సున్నాలతో కూడిన భవనం మాత్రమే కాదని ఇది పిల్లల భవిష్యత్తుకు పునాది వేసే స్థలమని తెలిపారు. ప్లే స్కూల్ అనేది ఉత్సుకత, దయను పెంపొందించే మరియు ఆట ద్వారా నేర్చుకోవడంలో ఆనందాన్ని నేర్పే ప్రదేశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ ప్యాక్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, బెంబడి బుచ్చిరెడ్డి, మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, హనుమంతరావు, సీనియర్ నాయకులు ఎస్వి సురేందర్ రెడ్డి, ధర్మారెడ్డి, బైండ్ల గోపాల్, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, మరియు స్థానిక నాయకులు, ప్లే స్కూల్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

- పెద్ద సంఖ్యలో హాజరైన ముస్లీంలు, మత పెద్దలు..

**తాండూరు, మార్చి 15 నీలగిరి వార్త :**

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం పాటించే ముస్లిం సోదరులకు పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఆదివారం తాండూరు పట్టణం క్లాసిక్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు పట్టణంలోని ముస్లీం సోదరులతో పాటు మత పెద్దలు, బీఆర్ఎస్ నాయకులు హాజరు అయ్యారు. సీనియర్ నాయకులు పైలెట్ రోహిత్ రెడ్డి తండ్రి పంజుగుల విఠల్ రెడ్డి ఇఫ్తార్ ప్రార్ధనల అనంతరం ముస్లీం మత పెద్దలకు పండ్లు తినిపించి రోజా విరమింప చేశారు. రోజంతా ఉపవాసం ముగిసిన తర్వాత కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి చేసే ఇఫ్తార్ విందు ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతను కూడా చాటుతుందని ఆయన అన్నారు.



# ఉప్పలమ్మ పండుగలో పాల్గొన్న నాయకులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట తహసిల్దారు కార్యాలయం దగ్గర రాచకొండ గణేష్ శ్రీ లక్ష్మీ ఇంటి వద్ద నిర్వహించిన ఉప్పలమ్మ పండుగ లో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాచ కొండ శ్రీనివాస్ జ్యోతి, కొత్త ఆంజనేయులు రజని తదితరులు పాల్గొన్నారు.



# కమలా నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షుడిగా గోకుల మదన్ రెడ్డి

**హయత్ నగర్ నీలగిరి వార్త(మార్చి 15):**

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కమలా నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా గోకుల మదన్ రెడ్డి ఆదివారం ఎన్నికైనట్లు ఒక ప్రకటనలో తెలిపారు. కాలనీ నూతన కమిటీ ఉపాధ్యక్షులుగా మిరియాల గణేశ్వరరావు ( గణేష్), అయ్యావారి పుష్పాంజలి, జనరల్ సెక్రెటరీగా తుమ్మల సుబ్బారావు, జాయింట్ సెక్రెటరీగా తపుటం సంగ్రామ్,జాయింట్ సెక్రెటరీగా బోయిని లక్ష్మి (అర్చన ), ఆర్గనైజింగ్ సెక్రెటరీగా జక్కిడి సునీత రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా దంతూరి వెంకటేష్ గౌడ్,లు ట్రెజరర్ గా చౌదరి దివాకర్ లింగం కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడు గోకులం మదన్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ సంక్షేమ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తానని తెలిపారు. తనకు పదవి బాధ్యతలు అప్పగించిన కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు.




# సూర్యాపేట లో మినిస్టర్ వైట్ షోరూం ప్రారంభం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలను అందించి వారి మన్ననలను పొందాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ లు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 31 వ వార్డు మాంగల్య షాపింగ్ మాల్ సమీపంలో 62వ మినిస్టర్ వైట్ షోరూంను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో అధునాతన కలెక్షన్స్ తో నిత్య నూతన వెరైటీలతో అతిపెద్ద స్టోర్ గా మినిస్టర్ వైట్ అవతరించిందని అన్నారు. ఈ స్టోర్ ను సూర్యాపేటలో ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. సూర్యాపేటలో ఈ స్టోర్ దినదిన అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సురేష్ రామ సుబ్రహ్మణ్యం, మేనేజర్ వెంకటేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, సంద్రపాటి విజయ్‌కుమార్, కొణతం రాజేష్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫారూఖ్, రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికులకు సన్మానించిన మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్


**దేవరకొండ నీలగిరి వార్త**

మైనంపల్లి గ్రామంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఆదివారం నాడు స్థానిక సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ పాలకవర్గ సభ్యులతో కలిసి వారి సేవలను గుర్తించి ఘనంగా సన్మానించి వారికి సబ్బులు.గ్లౌజులు. తలకు టోపీలను అందించారు. ప్రజాప్రభుత్వం -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు ఈకార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పులిజాల సంతోష వెంకట్. పులిజలా నాగరాజు. వడిత్య స్నేహ వినోద్.కొర్ర సునీత బద్దు. కొర్ర లక్ష్మీ ప్రశాంత్. పంచాయతీ కార్యదర్శి మాసారం అంబేద్కర్. గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కో -కన్వీనర్ గా శ్రీనివాస్

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కో-కన్వీనర్ గా నేలకొండపల్లి కి చెందిన పసుమర్తి శ్రీనివాస్ ని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పై క్షేత్ర స్థాయిలో పోరాటాలు చేపట్టనున్నట్లు తెలిపారు. వెలుగుమట్ల బాధితుల కోసం కోర్టును ఆశ్రయిస్తామని పేర్కొన్నారు. త్వరలోనే జిల్లా... మండల, గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా. కృషి చేయనున్నట్లు తెలిపారు. తన పై నమ్మకంతో జిల్లా కో-కన్వీనర్ గా """ -నియమించినందుకు కేంద్ర, రాష్ట్ర, జిల్లా కమిటికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సొసైటీ 15,500 ఆర్థిక సహాయం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై హైదరాబాదులో చికిత్స పొందుతున్న శ్రీనివాసచారి అనే విద్యార్థికి దేవరకొండ పట్టణానికి చెందిన ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సొసైటీ సభ్యులు 15,500 ఆర్థిక సహాయాన్ని ఆదివారం గ్రూప్ సభ్యులు ఆసుపత్రికి వెళ్లి తల్లిదండ్రులను పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి శ్రీనివాస చారి త్వరగా కోలుకోవాలని తమవంతుగా తోచినంత సహాయం అందించామని తెలిపారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో సముద్రాల ఆనంద్ ,రమేష్, సముద్రాల రేణుక, కళ్యాణి, మల్లికా, నీలిమ, అలంపల్లి పద్మ, సంజీవ నీల, ధనలక్ష్మి, రాజారావు, పందిరి వెంకన్న జ్యోతి హెచ్చైడి నరేందర్ కొమ్మినేని ఆంజనేయులు ,తాసిల్దార్ అమిన్ సింగ్, గోవింద సుమన్, కళ్యాణి కిరణ్ ,పందిరి హరిబాబు సురేఖ, మనీ, కుంచకూరు సంధ్య అశోక్ ఉన్నారు.



# ఇఫ్తార్ విందు స్నేహ బంధాన్ని పెంపొందిస్తాయి

- రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు
- నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

రంజాన్ పండుగ సందర్భంగా ఆదివారం దేవరకొండ పట్టణంలోని డిండి క్రాస్ రోడ్,మక్కా మజ్జిద్ లో ముస్లిం మైనార్టీ సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొని, ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనాలు నిర్వహించి, అడ్వాన్స్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతికగా నిలుస్తాయని, గంగా,జమున, తహజీప్ కు ప్రతిరూపంగా మారుతాయని ఎమ్మెల్యే అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో నియమ నిష్ఠతో ప్రత్యేక ప్రార్థనలతో ముస్లిం సోదరులు ఉపవాసాలు పాటిస్తున్నారని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉపవాస దీక్షలు పాటించిన ముస్లిం కుటుంబాలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.రంజాన్ పండుగ ప్రతి ముస్లిం ఇంట్లో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,సీనియర్ నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్, తాహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్లు,ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# నేడు సోమవారం నాడు సూర్యాపేట పట్టణం లో హోటల్స్, మిర్చి బండ్లు, ఇడ్లి బండ్లు , టీ స్టాల్స్, కర్రి పాయింట్ ల బంద్

- బంద్ కు ప్రజలు సహకరించాలి....

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణంలోని అన్ని రకాల హోటల్స్ , మిర్చి బండ్లు, ఇడ్లీ బండ్లు, టీ స్టాల్స్, కర్రి పాయింట్లు, బిర్యాని సెంటర్ లు సోమవారం (16/03/2026) నాడు జరిగే బంద్ లో పాల్గొంటున్నాయని సూర్యాపేట పట్టణ హోటల్స్ అసోసియేషన్ అద్యక్షులు పానుగంటి శ్రీనివాస్, పెట్టి వెండర్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు బిల్లకంటి జానకి రాం ( బ్లాసి జాని) అన్నారు. జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పశ్చిమాసియాలో యుద్ధం మూలంగా సూర్యాపేట పట్టణంలో కమర్షియల్ గ్యాస్ దొరకడం లేదని అంతేకాకుండా అధికారులు హోటల్స్ పై దాడులు చేస్తున్నారని తాము హోటల్స్ నడపలేని పరిస్థితి ఏర్పడిందని వారు అన్నారు. సూర్యాపేట పట్టణం లోని దాదాపుగా 150 హోటల్స్ లో 1500మంది పని చేస్తున్నారని, ప్రస్తుత పరిస్థితులలో వారికి ఉపాధి పోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తమకు కమర్షియల్ గ్యాస్ సప్లై చేయాలని, హోటల్స్ పై దాడులు నిలిపివేయాలని వారు తెలిపారు. సోమవారం నాడు జరిగే బంద్ లో టిఫిన్ సెంటర్లు, టీ స్టాల్స్ తో పాటు అందరు యజమానులు కూడా పాల్గొంటున్నారని వారు అన్నారు. ఈ సమావేశంలో హోటల్ యజమానులు మేడి పవన్, విశాల్, రమేష్, మొరిశెట్టి రాము, బొక్క శ్రీనివాస్, హరిప్రసాద్, ప్రవీణ్, రజనీకాంత్ , గాలి ప్రభాకర్, టి నరేష్, బత్తుల చిన్ని, రవ్వ సాంబయ్య, ఆదిత్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# అణగారిన వర్గాల ఆశాజ్యోతి మాన్యవర్ కాన్సిరాం

- అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలోఘనంగామాన్యవర్ కాన్షిరాం 92వ జయంతి వేడుకలు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 15**

మునగాల:సామాజిక న్యాయం, సమానత్వం,స్వాభిమానం కోసం జీవితాంతం పోరాడినమహనీయుడు,బహుజన ఉద్యమ పితామహుడు మాన్యవర్ కాన్సిరాం 92వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామంలో అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో,ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. మాన్యవర్ కాన్షిరాం భారతదేశంలో అణగారిన వర్గాలైన ఎస్సీ,ఎస్టీ,బీసీ మరియు మైనారిటీల హక్కుల కోసం తమ జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత నాయకుడు. “బహుజనులే దేశానికి అసలు శక్తి”అనే భావజాలంతో ఆయన సమాజంలో చైతన్యం కలిగించారు.ఆయన స్థాపించిన భోజన సమాజ్ పార్టీ ద్వారా బహుజన వర్గాలకు రాజకీయ ప్రతినిధిత్వం కల్పించేందుకు నిరంతరం కృషి చేశారు.కాన్షిరాం, ఆలోచనలు కేవలం రాజకీయాలకు మాత్రమే పరిమితం కాలేదు. సామాజిక మార్పు కోసం విద్య,చైతన్యం మరియు సంఘటిత శక్తి అవసరమని ఆయన ప్రజలకు తెలియజేశారు.అణగారిన వర్గాల స్వాభిమానాన్ని, పెంపొందించడంలో, ఆయన చేసిన కృషి భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుంది.ఈ సందర్భంగా యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమానత్వం,సామాజిక న్యాయం కోసం పనిచేయాలనిపిలుపు నిస్తున్నాము. బహుజన సమాజం ఐక్యంగా ఉంటేనే నిజమైన ప్రజాస్వామ్యం బలపడుతుందని



కాన్షిరాం, సిద్ధాంతం మనకు మార్గదర్శకం.మాన్యవర్ కాన్షిరాం గారి 92వ జయంతిసందర్భంగా ఆయనకు మనమందరం వినమ్రంగా ఘన నివాళులు అర్పిస్తూ,ఆయనఆశయసాధన కోసం కట్టుబడి పనిచేయాలని ప్రతిజ్ఞ చేయడం జరిగింది, ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు,బీఎస్పీ జిల్లా ప్రధానకార్యదర్శి మాతంగి ఏసుబాబు, కోదాడ నియోజక వర్గ స్వేరోస్ కార్యదర్శి గద్దల మోహన్ కుమార్ ,బీఎస్పీ నియోజకవర్గ కార్యదర్శి చిర్ర శ్రావణ్ కుమార్,ఉప్పరి సందీప్, బొడ్డుపల్లి నికేష్, మునగలేటి వెంకటేష్ ,చిర్ర ప్రదీప్,గోవర్ధన్,వంశీ,విక్రమ్, గణేష్, రిషి,నెమ్మది రాజు, రాజేష్ ,వినయ్, గోపి,చిర్రా వెంకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# శిలలను సైతం కరిగించగల శక్తి సంగీతానిది

- అలాంటి సంగీతాన్ని ప్రోత్సహించడంలో అభిమానులకు అందించడంలో సుధాబ్యాంక్ ముందుంటుంది
- త్యాగ శ్యామ దీక్షిత ఆరాధనలో సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

శిలలను సైతం కరిగించగల శక్తి సంగీతానికి ఉందని అలాంటి సంగీతాన్ని ప్రోత్సహించడంలో సంగీత ప్రియులకు అందించడంలో సుధా బ్యాంక్ ఎల్లప్పుడు ముందుంటుందని సుధా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్ అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక సుధా బ్యాంకు ఆడిటోరియంలో కర్ణాటక సంగీత త్రాయం ఆరాధన ఉత్సవాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ ప్రముఖ గాయకులు ఎన్నో జాతీయ అంతర్జాతీయ వేదికలపై తన గానాన్ని వినిపించిన ప్రపంచ ప్రఖ్యాత గాయకులు మోదుమూరి సుధాకర్ త్యాగ శ్యామ దీక్షిత ఆరాధన ఉత్సవంలో గానం చేయడం మనందరి అదృష్టం అన్నారు. సుధా బ్యాంకు సంగీతాన్ని సాహితి ప్రియులను గుర్తించి గౌరవించడంలో వారి ప్రతిభను వెలికి తీయడంలో ఎప్పుడు ముందుంటుందన్నారు. సుధా బ్యాంక్ వార్షికోత్సవ సందర్భంగా ప్రతి సంవత్సరం త్యాగరాజ ఆరాధన ఉత్సవాలను ఆనవాయితీగా నిర్వహిస్తు శాస్త్రీయ సంగీత గొప్పతనాన్ని గుర్తు చేస్తుందన్నారు. కర్ణాటక సంగీత త్రయం ఆరాధనోత్సవం





లో భాగంగా త్యాగ శ్యామ దీక్షిత ఆరాధన ఉత్సవాన్ని ప్రముఖ సంగీత విద్వాంసులు ఎన్సీఆర్ సంగీత పరిషత్ ఎన్.సి.ఆర్.రంగాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆరాధన ఉత్సవాన్ని సూర్యాపేట సంగీత ప్రియులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం అభినందనీయమన్నారు. అనంతరం ప్రముఖ సంగీత విధ్వంసులు ఎన్సీ రంగాచార్యులు, గాయకులు మోదుమూరి సుధాకర్, ఎన్ . వయోలిన్ న్ సి.మాధవ, మృదంగం అరవింద్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జె.శశిధర్, డీఎస్వి శర్మ, బ్యాంకు వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్ర శేఖర్, డైరెక్టర్ లు తోట శ్యాం ప్రసాద్, బోనగిరి భాస్కర్, ,ఏపూరి శ్రవణ్ కుమార్, పివి సి శర్మ ,,కొత్త మల్లికార్జున్, మేనేజర్లు రవీందర్ రెడ్డి,సైదులు, అంజన్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, మధు, అంజన, గుండా ఉపేందర్, విద్యాసాగర్ ,కృష్ణ, పాటు పెద్ద ఎత్తున సంగీత ప్రియులు, అభిమానులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# బీమా పాలసీదారులకు మార్చి నెల సువర్ణ అవకాశం

- సీనియర్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ ఎస్ఎస్ శ్రీనివాసరావు.......

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 15**



మునగాల:ఆర్థిక సంవత్సరం ముగింపు మాసమైన మార్చి నెలలో కొత్తగా జీవిత, ఆరోగ్య బీమా పాలసీలు తీసుకోవడం ద్వారా పాలసీదారులు అనేక ప్రయోజనాలు పొందవచ్చని సీనియర్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ ఎస్.ఎస్. శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈ నెలలో పాలసీ తీసుకోవడం వల్ల ఒక సంవత్సరం బోనస్ వెంటనే లభిస్తుందని, అలాగే ఒక ఏడాది వయస్సు తగ్గి ప్రీమియం భారం కూడా తగ్గుతుందని వివరించారు. ‘డేటింగ్ బ్యాక్‘ సౌకర్యం ద్వారా నచ్చిన తేదీని ఎంచుకునే వీలుందని, ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు సెక్షన్ 80సి కింద రూ. 1.50 లక్షల వరకు పన్ను మినహాయింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకుని కుటుంబానికి తగిన జీవిత, ఆరోగ్య భీమా భద్రత కల్పించాలని కోరారు.

# చైతన్యానికి మారుపేరుగా కోదాడ పబ్లిక్ క్లబ్ నిలవాలి

- విజ్ఞానం ,వినోదం , ఆనందం లక్ష్యాలను క్లబ్ నెరవేర్చాలి...
- కోదాడ పబ్లిక్ క్లబ్ జనరల్ బాడీ సమావేశం లో ఏక గ్రీవ తీర్మానాలు....

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 15**

మునగాల:నూతన పాలక వర్గం ఎన్నిక కు నామినేషన్ లు..చైతన్యానికి మారుపేరుగా కోదాడ పబ్లిక్ క్లబ్ నిలవాలని పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడు పట్టాభి రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పబ్లిక్ క్లబ్ లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. విజ్ఞానం వినోదం ఆనందం లక్ష్యాలతో ఏర్పడ్డ క్లబ్ ఆ లక్ష్యాలను ముందుకు సాగే విధంగా సభ్యులు సహకరించాలన్నారు. క్లబ్ సామాజిక సేవలను ముందుకు తీసుకెళ్ళాలన్నారు.ఈ సందర్భంగా గత రెండేళ్ల కాలంలో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జమాఖర్చుల వివరాలను కార్యదర్శి నివేదికలో కార్యదర్శి రాంబాబు సభ్యుల ముందు చదివి వినిపించారు. కార్యదర్శి నివేదికను సభ్యులు ఏకగ్రీవంగా చప్పట్లతో ఆమోదించారు. నూతన పాలకవర్గానికి ఎన్నికల అధికారిగా ఎస్ ఆర్ కె మూర్తి వ్యవహరిస్తూ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేశారు. కాగా అధ్యక్ష కార్యదర్శులతో పాటు పలు పదవులకు పలువురు నామినేషన్లు వేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగుతుందని క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈకార్యక్రమంలో సీనియర్ క్లబ్ సభ్యులు ముత్తవరపు పాండురంగారావు, రావెళ్ల సీతారామయ్య, చిన్నపరెడ్డి, ఆవుల రామారావు, భారత రెడ్డి, సత్తిబాబు, రామిరెడ్డి, వేనేపల్లి సత్యనారాయణ, వేణుగోపాలరావు, కారు మంచి సత్యనారాయణ, వేనేపల్లి వెంకటేశ్వరరావు, చింతలపాటి శ్రీనివాసరావు, ఎయిర్ ఫోర్స్ వెంకట్ రెడ్డి, కొత్త బ్రహ్మయ్య, కత్రం సీతారాంరెడ్డి,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# 5వ వార్డ్ మెంబర్ సిద్దుల వీరయ్య కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీనాయకులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 15**

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామానికి చెందిన ఐదో వార్డ్ మెంబర్ సిద్దుల వీరయ్య కుమారుడి వివాహం నడిగూడెం మండల కేంద్రంలో స్థానిక కొల్లు కోటయ్య ఫంక్షన్ హాల్ నందు, వివాహం జరిగింది,ఈ వివాహవేడుక,కు బీ.సీ. యువజనసంఘం జిల్లా అధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంపెల్లి వీరబాబు గౌడ్, రైతురక్షణఎత్తిపోతలపథకం లిఫ్ట్ వైస్ చైర్మన్ గన్న నరసింహారావు,ఉపసర్పంచ్ అమరగాని వీరభద్రం గౌడ్, మాజీ సర్పంచ్ మండవసత్యనారాయణ, సింగిల్ విండో డైరెక్టర్ మండవ శ్రీను, పాలకవర్గ సభ్యులు అమరగాని వీరబాబు, హాజరై వధూవరులను ఆశీర్వదించారు,ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు దొంగరి అప్పారావు, చిత్తలూరి మురళి, పనస చిన్న శ్రీను, జూకూరి ప్రవీణ్, సిద్దుల నాగేశ్వరరావు, బచ్చు నరసింహారావు, సురభి రామచంద్రయ్య, అమరగాని రమేష్, కొమ్రరాజు వీరయ్య, బచ్చు శ్రీను, నాగయ్య, జూకూరి అనిల్, తదితరులు పాల్గొన్నారు.





# గ్యాస్ బుకింగ్ పేరుతో సైబర్ మోసాలు మండల ప్రజలుఅప్రమత్తంగా ఉండాలి ఎస్సై బి ప్రవీణ్ కుమార్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 15**



మునగాల:గ్యాస్ సిలిండర్ బుకింగ్ పేరుతో జరిగే సైబర్ మోసాల పట్ల మునగాల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ సూచించారు. ఆదివారం ఒక పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. కేవైసీ అప్ డేట్, సబ్సిడీ పేరుతో వచ్చే నకిలీ లింకులు క్లిక్ చేయవద్దని, ఓటీపీలు పంపవద్దని మండల ప్రజలకు సూచించారు. బుకింగ్ కోసం అధికారిక యూప్ లు మాత్రమే వాడాలన్నారు.ఎవరైనా మోసపోతే వెంటనే 1930 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు.

# ఎంజీఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

- యం యల్ ఎ నాయిని రాజేందర్ రెడ్డి హామీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఆదివారం పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 3194 (ఐ యన్ టీ యూ సి ) యం జీ యం బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షురాలు పి.శాంతి కుమారి అధ్యక్షతన బత్తిని సుదర్శన్ గౌడ్ ఐ యన్ టీ యూ సి 3194 స్టేట్ వైస్ ప్రెసిడెంట్, చైర్మన్ ఉమ్మడి వరంగల్ జిల్లా మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ కొడిపాక కార్తీక్ సగర గారల ఆధ్వర్యంలో హన్మకొండ యం ఎల్ ఎ నాయిని రాజేందర్ రెడ్డి ని క్యాంపు ఆఫీస్ లో కలిసి పూల భోకే ఇచ్చి, శాలువా తో సత్కరించడం జరిగింది.యం ఎల్ ఎ చేతుల మీదుగా నూతన సంవత్సరం క్యాలెండరు ఆవిష్కరణ ఘనంగా జరిగింది."ఈ సందర్భంగా స్టేట్ వైస్ ప్రెసిడెంట్, ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుచూ ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న పి ఆర్ సి, డి ఎ లు, పెండింగ్ బిల్స్, తో పాటు పలు సమస్యలు ఇప్పటికే చాలా ఆలస్యం కావడం వల్ల ఉద్యోగుల చాలా బాధల్లో ఉన్నారని, ఉద్యోగుల సమస్యలు తొందరగా పరిష్కారం కావడానికి అసెంబ్లీ సమావేశం లో మాట్లాడాలి అని విన్న వించడం జరిగింది.ఈ సందర్భంగా యం యల్ ఎ మాట్లాడుచూ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కొరకు ప్రభుత్వం తో మాట్లాడి పరిష్కారం చేస్తామని, యం జి యం హాస్పిటల్ లో పనిచేస్తున్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న



సమస్యలు మీద కూడా త్వరలోనే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినారు.ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎ.సరలా రాణి, యం జి యం బ్రాంచ్ ఉపాధ్యక్షురాలు యస్.రాజ్య లక్ష్మి, బి. సుజాత,టీ జి పి వో ఎ వరంగల్ జిల్లా అధ్యక్షులు నార్ల వేణు, ఆప్తాలమిక్ ఆఫీసర్స్ నాయకులు చుక్క రవి కుమార్, రామ్ చందర్, యూనియన్ నాయకులు కృష్ణ మూర్తి, నిఖిత, ఆర్. సునీల్, తిరుపతి రెడ్డి, రజిని, రామ్ రాజ్, జయరాజ్, యం డి అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

**నాంపల్లి నీలగిరి వార్త మార్చి 15,**

మండలంలోని రేక్య తండాగ్రామపంచాయతీ పరిధిలోని వస్త్రం తండా సాగర్ హైవేపై కొండమల్లేపల్లి నుండి ప్యాసింజర్ ఆటో చింతపల్లి వైపు వెళ్తుండగా వెనూక వైపు నుంచి లారీ బలంగా ఢీకొట్టడంతోరోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ చింతపల్లి మండలం కోర్రమాన్సింగ్ తండా చెందిన కొర బాధ్య (57) బీహార్ కు చెందిన సంతోష్ కాలిఫ్ (40) ఏపీకి చెందిన ఇసాక్ (55)అక్కడికక్కడే మృతి చెందారు.7 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు క్షతగాత్రులను దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు అందిస్తున్నారు మృతుడు బాధ్య కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై కె,లింగారెడ్డి తెలిపారు.









# తెలుగు బుక్ ఆఫ్ రికార్డు లో చోటు సాధించిన వెంకటలక్ష్మి,

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండల కేంద్రం కు చెందిన సామాజిక 'కార్యకర్త గండికోట వెంకటలక్ష్మి తెలుగు బుక్ రికార్డులో చోటు దక్కించుకుంది. సనాతన ధర్మ ప్రచారం, ఆధ్యాత్మిక బోధన మరియు సామాజిక సేవా కార్యక్రమాలలో విశేష కృషి చేశాడు. శ్రీ బాలా పరివారం ఆధ్వర్యంలో సౌందర్యలహరి అతా హస్రనామం విష్ణు సహస్రనామం.. లక్ష్మి సహస్రనామం, తిరుప్పావై వంటి గ్రంధాల బోధన ను ఆన్లైన్ మరియు ఆన్లైన్ ద్వారా విస్తృతంగా నిర్వహించారు. దేవాలయంలో, నిత్యపారాయణ కార్యక్రమాలు నిర్వహించటం అలాగే మహిళా సాధికారత మరియు పేద విద్యార్థుల విద్యకు ప్రోత్సాహం వంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టినందును వారి విశిష్ట ఆధ్యాత్మక సేవలను పురష్కరించుకుని తెలుగు బుక్ ను అధ్యాత్మక -విభాగంలో అధికారికంగా నమో చేసినట్లు తెలిపారు.గుర్తింపు పత్రం, షీల్డ్ ను తెలుగు బుక్ ఆఫ్ రికార్డు ప్రతినిధి మధుసూదన్రా రాజు. అందించారు. ఈ సందర్భంగా ఆమె ను మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి తో పాటు పలువురు అభినందించారు.



# రైతాంగం వ్యతిరేక ప్రభుత్వం

- రైతు భరోసా చెల్లించాలని

సంతకాల సేకరణ...

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో రాష్ట్రంలో రైతాంగం వ్యతిరేక ప్రభుత్వం పాలన సాగిస్తుందని బీజేపీ. మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం సంతకాల సేకరణ కార్యక్రమం ను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వెంటనే రైతు భరోసా అందించాలని కోరారు.రైతాంగం సమస్యలను పరిష్కరించే వరకు పార్టీ అధ్వర్యంలో దశల వారీగా ఆందోళన లు చేపడతాదుని పేర్కొన్నారు. అందులో భాగంగానే రైతుల సంతకాల సేకరణ ఉద్యమం ను చేపట్టినట్లు. తెలిపారు. ప్రభుత్వం స్పందించకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని. హెచ్చరించాడు, రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వలకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా పంటల పధకం ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బాజా రామకృష్ణ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పుట్టా సత్యనారాయణ, పిట్టల సూరిబాయి, తంగెళ్ల సతీష్, కొండా హర్షవర్ధన్, సురేష్, కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.



# జగన్నాధపురంకాంగ్రెస్ పార్టీనాయకులు షేక్ గౌస్మియా కువహార్తె వివాహ వేడుకలకు హాజరై

- నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఎన్ పద్మావతిరెడ్డి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 15**

మునగాల:మండలపరిధిలోని జగన్నాధపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీనాయకులు షేక్ గౌస్మియా కుమార్తె వివాహవేడుకలకు కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి హాజరై నూతనవధూవరులను ఆశీర్వదించారు,ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, కే ఎల్ ఎన్, ప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుతక్కెళ్ళపాటి సాయి, జగన్నాధపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఇఫ్తార్ విందు లో పాలుగోన్నా తంబూరి దయాకర్ రెడ్డి

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు కు హాజరైన పాలేరు నియోజకవర్గం క్యాంప్ ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి హాజరైనారు... వారు మాట్లాడుతూ ముస్లిమ్స్ కు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు... పేద ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే డబల్ బెడ్ రూమ్ ఇల్లులు రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు ఉన్నవారికి ఐదు లక్షలు శాంక్షన్ అయిందని అన్నారు... అనంతరం ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ తోఫాన్ని పంపిణీ చేశారు... ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరివేక్షణ రాష్ట్ర అధ్యక్షులు సాదిక్,నేలకొండపల్లి తాసిల్దారు వెంకటేశ్వరరావు,మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు,మజీద్ కమిటీ వారుసెక్రెటరీ సుభాన్ నెల్లూరు భద్రయ్య కొడాలి గోవిందరావు,మామిడి వెంకన్న,పసుపులేటి శ్రీలత,వివిధ గ్రామాల సర్పంచులు కార్యక్రమం లో పాలుగున్నారు.



# ఉప్పలమ్మ కార్యక్రమానికి హాజరైన తుంబూరి దయాకర్ రెడ్డి

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో యువజన కాంగ్రెస్ నాయకులు వాకా శ్రీనాద్ ఉప్పలమ్మ కార్యక్రమానికి రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరి దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు పసుపులేటి శ్రీలత, మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న,మాజీ ఉప సర్పంచ్లు చిన్నంచెట్టి రాంబాబు,లక్కం ఏడుకొండలు,వార్డు సభ్యులు సామాల కోటేశ్వరరావు, వినోద్, నాయకులు కూరాకుల నాగేశ్వరరావు, మన్నే నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన

- హైదరాబాదులో ఇఫ్తార్ విందు పాల్గొన్న.

- వరంగల్ డిసిసి అధ్యక్షుడు మొహమ్మద్ అయూబ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ముస్లింల పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష పరులకు ఇఫ్తార్ విందు సీఎం రేవంత్ రెడ్డి మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మమ్మద్ అయూబ్ గారు పాల్గొన్నారు సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ముస్లింలు అభివృద్ధికై అహర్నిశలు పాటుపడుతున్న ప్రభుత్వం తెలంగాణ ప్రజా ప్రభుత్వం అని చెప్పి రానున్న రోజుల్లో ముస్లింలకు అన్ని రంగాల్లో అభివృద్ధికై బాటలు వేస్తామని హాజరుద్దీన్ కు మైనార్టీ శాఖ క్రికెట్ క్రీడాకారుడు సిరాజుకు డిఎస్పి పదవి నికత్ జరిగిన కు రెండు కోట్ల రూపాయల నజరానా ఇవే కాకుండా అన్ని రంగాల్లో ముస్లిం యువతకు మహిళలకు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పి ప్రసంగించినారు మరి ముఖ్యంగా ముస్లింలు మరియు హిందువులు పవిత్రంగా జరుపుకునే ఉగాది రంజాన్ పండుగ ఒకరోజు గ్యాపులో రావడం మంచి పరిణామం హిందూ ముస్లిం సోదరులందరికీ కూడా గంగ జమున తేజగులక్క కలసి ఉండాలని చెప్పి ప్రసంగంలో తెలిపినారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహేష్ కుమార్ గౌడ్,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పొన్నం ప్రభాకర్,రాజ్యసభ సభ్యులు ఉదయం నరేందర్ రెడ్డి,అనిల్ యాదవ్, ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు , దానం నాగేందర్, మైనార్టీ విభాగ చైర్మన్లు పాల్గొన్నారు

# అపరమేధావి డా.గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో చెన్నారంలో 25 కేజీల బియ్యం కూరగాయలు పండ్లు పంపిణీ

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలో ఇటీవల కుక్కర్ పేలడంతో మద్దెల కొరి వీరయ్య కు శరీర భాగాలు కాలాయి. ఈ విషయం స్థానికుల ద్వారా తెలియడంతో అపర మేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి బాధితుడి ఇంటికి వెళ్లి అతడిని పరామర్శించి వారికి 25 కేజీల బియ్యం, 4 కేజీల కూరగాయలు,పండ్లు పంపిణీ చేశారు. ఇప్పటివరకు 3 వేదికల మీద కూరగాయలు పంపిణీ చేసినట్టు అభిమానుల సంఘ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా గుగ్గిళ్ళ దివ్యమూర్తి మాట్లాడుతూ సహాయం చేయడం వల్ల మనిషి యొక్క మహత్తు పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మాజీ ఎంపీపీ రచ్చ నరసింహారావు, చెన్నారం 3వ వార్డు మెంబర్ మరియు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తోళ్ళ వీరస్వామి, అభిమానుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం,సామాజిక సేవా జాతీయ అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, రాష్ట్ర సమన్వయకర్త కట్టెకోలే వెంకటేశ్వర్లు, రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు వడ్లమూడి శ్రీనివాసరావు, లాలు, భవాని, మద్దెల జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# కిడ్నీ సమస్యలకు బస్వారాజ్ కుమార్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో

- నెఫ్రాన్ కిడ్నీ సెంటర్ నిర్మల్ మల్టీ స్పెషల్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



బుధవారం నగరంలోని దేశాయిపేట రోడ్డు లోని ఎంవీ కాలనీ రోడ్ నెంబర్ వన్ లోని నిర్మల హాస్పిటల్, నిఫ్రాన్ కిడ్నీ సెంటర్ ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ బస్వారాజ్ కుమార్, ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ రాఘవేంద్ర ప్రదీప్ ఎంఎస్, ఎం సి హెచ్ పర్యవేక్షణలో కిడ్నీ సమస్యలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ అనుబంధ ఉచిత వైద్య శిబిరం మూడు రోజులపాటు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు డాక్టర్ రాఘవేంద్ర ప్రదీప్ చే సుమారు వందమందికి పైగా ఉచిత కిడ్నీ శిబిరంలో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాఘవేంద్ర ప్రదీప్ మాట్లాడుతూ నిర్మల హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులోకి వచ్చాయని దాదాపుగా 250 మందికి పైగా ఆపరేషన్ చేసి ప్రజలకు సేవ చేశామని ఇలాగే ఈ సేవలను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని అత్యంత ఆధునిక వైద్య పరికరాలు అంతర్జాతీయ ప్రమాణాలతో సేవల అందుబాటులోకి ఉన్నాయని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నెప్రాన్ కిడ్నీ సెంటర్ సిబ్బంది, నిర్మల్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# సంగెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో పాల్గొన్న

-పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఆదివారం సంగెం మండల కేంద్రంలోని మజీద్ యందు రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పండుగ సోదరభావం, సహనం, పరస్పర గౌరవానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని,రంజాన్ మాసం పవిత్రతను ప్రతి ఒక్కరూ పాటిస్తూ శాంతి, సౌభ్రాతృత్వంతో పండుగను జరుపుకోవాలని కోరారు.



# శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల మూడవరోజు

- శ్రీ సుదర్శన నారసింహ ఇష్టి, హనుమత్ సేవా, రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి తిరు కళ్యాణం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఈనెల 13వ తారీకు శుక్రవారం నుండి 18 వ తారీకు బుధవారం వరకు ఆరు రోజులు పాంచహ్నిక బ్రహ్మోత్సవాల లో ఆదివారం ఉదయం శ్రీ సుదర్శన నారసింహ ఇష్టి, హనుమత్ సేవ, సాయంత్రం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణు గోపాలస్వామి తిరు కల్యాణమహోత్సవం అంగరంగ వైభవం గా వందలాది భక్తుల మధ్య జరిగింది. కళ్యాణం లో ఆలయ అర్చకులు ఆరుట్ల గోపాలచారి, ప్రదీప చార్యులు యాగ్నికులుగా ఠయ్యాల రాఘవచారీ కమిటీ కార్యదర్శి కొత్త వెంకటకృష్ణ,కోశాధికారి పబ్బ విశ్వప్రసాద్, ఆర్గనైసింగ్ సెక్రటరీ తోట నవీన్ కుమార్ ధర్మకర్తలు బెజుగం రజనీకాంత్, కాసుల సురేష్ బాబు, భాగ్యలక్ష్మి,కమిటీ సభ్యులు పాలరాపు పనేష్,దివ్వెల నాగరాజు, శ్రీనివాస్, నీల రాజన్న, సర్వేశ్వర్ రావు, గన్ను సతీష్ మరియు దేవాలయ మహిళ భక్త బృందం పాల్గొన్నారు.





# రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

- రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం రాయితీ పై యంత్రాలను పంపిణీ చేసిన.
- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఆదివారం సంగెం మండల కేంద్రంలోని రైతు వేదిక యందు గీసుగొండ సంగెం మండలాల పరిధిలోని రైతు లబ్ధిదారులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించి ఆర్థికంగా బలోపేతం కావాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధునిక వ్యవసాయ యంత్రాలను సబ్సిడీపై పంపిణీ చేస్తున్నామని అన్నారు.రైతుల అభివృద్ధే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తూ రైతులకు అవసరమైన యంత్రాలు, సాంకేతిక సహాయం అందించడం ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వ్యవసాయ యంత్రాల వినియోగం ద్వారా రైతులకు శ్రమ తగ్గి, ఉత్పత్తి పెరుగుతుందని



అన్నారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు యాంత్రికరణ పద్ధతులు పాటించాలని అన్నారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, రైతుల ఆదాయం పెరగడం లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలని సూచించారు.

# మహబూబాబాద్ జిల్లాలో విస్తృతంగా గంజాయి విక్రయాలు

- అప్రమత్తమైన మరిపెడ పోలీసుల సీక్రెట్ ఆపరేషన్‌లో ఇద్దరు అరెస్ట్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

మహబూబాబాద్ జిల్లాలో గంజాయి అక్రమ రవాణా విక్రయాలు పెరుగుతున్న నేపథ్యంలో మరిపెడ పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. అబ్బాయి పాలెం గ్రామ శివారులో గంజాయి విక్రయానికి వస్తున్నారని వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు మరిపెడ ఎస్సై ఈ. వీరభద్రరావు సిబ్బందితో కలిసి సీక్రెట్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా డ్యూక్ బైక్‌పై గంజాయి తీసుకువచ్చి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు మోతి మండలానికి చెందిన బానోతు సింహాద్రి, జరుపుల సింహాద్రిగా గుర్తించారు. వారి వద్ద నుండి సుమారు ఒక కేజీ గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.50 వేలుగా పోలీసులు అంచనా వేశారు. అలాగే గంజాయి రవాణాకు ఉపయోగించిన కేటీఎం డ్యూక్ బైక్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.జిల్లాలో మత్తు పదార్థాల అక్రమ రవాణాపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ ప్రజల భద్రత కోసం మరిపెడ పోలీసులు నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు యువతను తప్పుదోవ పట్టిస్తున్నాయని గుర్తించి వాటి నిర్మూలన కోసం ప్రత్యేక నిఘా పెట్టి



సీక్రెట్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. ప్రజల సహకారంతో నేరాలను అరికట్టేందుకు పోలీసులు కృషి చేస్తుండటం అభినందనీయమని స్థానికులు పేర్కొంటున్నారు.ఈ సందర్భంగా ఎస్సై ఈ. వీరభద్రరావు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా గంజాయి వంటి మత్తు పదార్థాలను విక్రయిస్తున్నట్లు లేదా సేవిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న మరిపెడ పోలీస్ సిబ్బంది సాయికిరణ్, శ్రీనివాస్, గణేష్, రవీందర్, రమేష్‌లను ఎస్సై అభినందించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం

- పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం.
- ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న.
- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఆదివారం సంగెం మండలం తీగరాజు పల్లి కుంటపల్లి గ్రామాలలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.



# పన్నులు సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి సహకరించండి

- జిల్లా కలెక్టర్/జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్.
- 54 వ డివిజన్‌లో రూ.96,056 పన్నుల వసూలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

పన్నులు సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్/జీ డబ్ల్యూ ఎం సి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ నగర ప్రజలను కోరారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆస్తి పన్నుల సేకరణ కార్యక్రమాన్ని అధికారులు కొనసాగిస్తున్నారని, ఇందులో భాగంగా ఆదివారం నగరంలోని 54 వ డివిజన్‌లో ప్రత్యేక పన్నుల సేకరణ డ్రైవ్ లో భాగం గా రూ.96,056 పన్ను మొత్తాన్ని అధికారులు సిబ్బంది వసూలు చేశారని, ఈ ఆర్థిక సం.లోగా సూచించిన లక్ష్యాన్ని చేరుకోవాల్సిన అవసరం ఉందని గడువు ముగింపు లోగా ఆస్తి, నల్లా పన్నులు చెల్లించి సహకరించాలని కలెక్టర్/ కమిషనర్ కోరారు.పన్నుల సేకరణ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్/ సి హెచ్ ఓ రమేష్, డి ఈ సతీష్, రెవెన్యూ ఆఫీసర్ సంతోష్, ఆర్ ఐ నరేష్ వార్డ్ ఆఫీసర్ జెస్సీ, బిల్ కలెక్టర్లు శ్రీనివాస్, రాయ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నిరుపేద ముస్లింలకు దుస్తులు పంపిణీ చేసిన

- వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బిజెపి రాష్ట్ర నాయకులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ నగరంలోని ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన ఎంఎస్ పాషా ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని నిర్వహించిన దుస్తుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు సుమారు 1500 మంది ముస్లిం సోదర సోదరీమణులకు చీరలు దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రేమ, శాంతి, సేవా భావానికి ప్రతీక అని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు పరస్పర సౌభ్రాతృత్వంతో కలిసి మెలిసి ఉండాలని, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఎంఎస్ పాషా ప్రతి సంవత్సరం రంజాన్ సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్ స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు, ప్రాంతీయ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సహకార సంఘాలతోనే నిరుపేద ల అభివృద్ధి

- జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ నగరంలోని నయీమ్ నగర్, విద్యారణ్యపురి గంగపుత్ర (బెస్త) పరపతి సంఘం రెండవ వార్షిక సమావేశము అధ్యక్షులు పి మహిపాల్ అధ్యక్షతన నిర్వహించనైనది.ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా సహకార శాఖ అధికారి సంజీవ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి సహకార సూక్తి,పరస్పర సహాయ సహకార సంఘం ఏర్పాటు వల్ల చట్టపరంగా సంఘమునకు వర్తించే అధికారం, బాధ్యతలు, రుణ గ్రహీతలు డిఫాల్ట్ అయినచో చట్టపరమైన చర్యల పై తెలిపారు. హనుమకొండ సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ జగన్ మోహన్ రావు, అధ్యక్షులు పీ మహిపాల్ మాట్లాడుతూ 2005 మ్యాక్స్ చట్టం ప్రకారం సహకార సంఘం ఏర్పాటు చేసుకునే ఆలోచన అభినందనీయమని తెలిపారు.ఇట్టి విషయమై వారు సంఘ సభ్యులను అభినందించి సత్వరమే మీ దరఖాస్తులను పరిశీలించి రిజిస్ట్రేషన్ చేయగలమని హామీ ఇచ్చినారు.ఈ కార్యక్రమంలో 60 మంది పరపతి సంఘం సభ్యులు హాజరైనారు. వార్షిక నివేదికను కోశాధికారి సభలో ప్రవేశపెట్టగా సభ్యులు అమోదించారు.



# బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ ఆధ్వర్యంలో ఘనంగా కాన్సిరాం జయంతి

**నీలగిరి వార్త వనపర్తి జిల్లా ప్రతినిధి**

బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాన్సీరామ్ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా" సతీష్ యాదవ్.

ఈరోజు అంబేద్కర్ చౌక్ లో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎస్సీ ఎస్టీ బీసీ జాక్ ఆధ్వర్యంలో మాన్యశ్రీ కాన్సిరాం 92వ జయంతి నీ ఏర్పాటుచేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా" సతీష్ యాదవ్ మాట్లాడుతూ, దేశంలో బహుజనులకు ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆధ్యుడు అయితే..... తరువాతి తరంలో కాన్సిరాం బాటలు వేశారని, అదే బాటలో ఎస్సీ. ఎస్టీ. బీసీ లు నడవాలని, అలా నడవాలంటే మనమంతా ఏకం కావాలని, ఇప్పటికీ రెండు మూడు కులాలు రాజ్యమేలుతుంటే 120 కులాలు మాత్రం ఊడిగం చేస్తున్నాయని, దాని నుండి బయట పడాలంటే,అంబేద్కర్ కాన్సిరాం బాటలో నడిచి రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని కొద్దిమంది నీడ నుండి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు బయటకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అంతకుముందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు డా" సతీష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ చీర్ల చందర్, గట్టయ్య, కొత్త గొల్ల శంకర్ తదితరులు పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డా" సతీష్ యాదవ్ తో పాటు బీసీ ఎస్సీ ఎస్టీ జాబ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, గట్టయ్య, కురుమన్న, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కొత్తగొల్ల శంకర్, జి.టి శ్యామ్, టౌన్ అధ్యక్షుడు రాజనగరం రామస్వామి, బలరాం, శివ, సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు




# కామారెడ్డిలో 31 ఎల్ పి జి సిలిండర్లు స్వాధీనం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఎల్ పి జి గ్యాస్ కొరత నేపథ్యంలో సివిల్ సప్లయ్ అధికారులు దాడులను ముమ్మరం చేశారు. జిల్లాలోని శనివారం వివిధ మండలాల్లో చేపట్టిన తనిఖీల్లో 30 సిలిండర్లు స్వాధీనం చేసుకున్న అధికారులు ఆదివారం కూడా దాడులు కొనసాగించారు.జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో..ఈ దాడుల్లో 31 ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలోని కామారెడ్డి, బాన్సువాడ, గాంధారి, జుక్కల్ మండలాల్లో పలు హోటళ్లు, మెస్‌లలో అధికారులు దాడులు నిర్వహించారు. గృహ అవసరాలకు వినియోగించాల్సిన ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వాడుతున్నట్లుగా గుర్తించి 30 సంస్థల్లో 31 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో ఆదివారం 4,117 సిలిండర్లు బుకింగ్ కాగా 3,038 సిలిండర్లు సరఫరా చేసినట్టు తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం వివిధ గ్యాస్ ఏజన్సీల వద్ద 5,744 గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందవద్దని కోరారు.



# బీఆర్ఎస్, బీజేపీకి షాక్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి నియోజకవర్గం బిక్నూర్, మండలం అంతంపల్లి గ్రామం నుంచి టీపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు. కామారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని బిక్నూర్ మండలం అంతంపల్లి గ్రామనికి చెందిన బీజేపీ,బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి బిగ్ షాక్ ఇచ్చారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై బీజేపీ,బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాబోయే జెడ్పిటిసి,ఎంపీటీసీ,ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో, సరుగు సందీప్, చైతన్య, ప్రవీణ్, అంజి, అజయ్, శ్రీకాంత్, మహేష్, రాజు, పాల్గొన్నారు.



# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

## - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, 15 మర్చి నీలగిరి వార్త**

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వార్డు మెంబెర్ ఇమ్రాన్ ఖాన్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ యూసుబ్ అలీ సలామ్ సార్, మాజీ సర్పంచ్ ఆనంగళ్ల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య,అంతటి రాజు గౌడ్, మాధగోని జంగయ్య గౌడ్, పంబాల శివకుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగల పరమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు రావుల నాగరాజ్, కొల్లోజు విశ్వనాథ్ చారి, మైనారిటీ నాయకులు గాళ్ళేబ్, జహంగిర్, ఎండి హమీద్, ఎండి రఫిక్, సర్వర్, ఖలీల్, సలీమ్ తదితర ముస్లిం సోదరులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

# కామారెడ్డి పట్టణంలోని మదీనా మసీదులో ఇఫ్తార్ విందులో పాల్గొన్న టౌన్ ఎస్‌హెచ్ఓ నరహరి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల మదీనా మసీదులో ఆదివారం నిర్వహించిన ఇఫ్తార్ విందు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కామారెడ్డి టౌన్ ఎస్‌హెచ్ఓ నరహరి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్‌హెచ్ఓ నరహరి రంజాన్ మాసం యొక్క విశిష్టతను వివరించారు. రంజాన్ మాసం కేవలం ఉపవాసాల నెల మాత్రమే కాకుండా, మనస్సును పరిశుభ్రం చేసుకునే ఆత్మపరిశీలన కాలమని తెలిపారు. ఉపవాసం ద్వారా నియమం, సహనం, క్రమశిక్షణ పెంపొందుతాయని, అలాగే పేదల పట్ల కరుణాభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.ఈ పవిత్ర మాసంలో దానధర్మాలు, సహనశీలత, సోదరభావం వంటి విలువలు మరింతగా వెలుగులోకి వస్తాయని చెప్పారు. అల్లా కృపతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు నెలకొనాలని ఆకాంక్షించారు.అలాగే అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగి కామారెడ్డి పట్టణాన్ని రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి టౌన్ ఎస్ఐ వినయ్ సాగర్ మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.




# గర్రెపల్లిలో ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమం

**సుల్తానాబాద్ మార్చి 15 నీలగిరి వార్త**

సుల్తానాబాద్ మండలంగర్రెపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా మల్టీపర్పస్ వర్కర్లకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పెద్దపెల్లి ఇంచార్జ్ జిల్లా పంచాయతీ అధికారి దేవకీ దేవి సర్పంచ్ వీరగోని రమేష్ ఉప సర్పంచ్ బోగిరి నవీన్ పంచాయతీ కార్యదర్శి కొండ శ్రీధర్ కారోబార్ వెంకటేష్ గ్రామ పంచాయతీ సిబ్బంది వార్డు సభ్యులు గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..




# పేదింటి పెళ్లికూతురికి పుస్తె మట్టెల అందజేత

## - టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని చిన్న మల్లారెడ్డి గ్రామానికి రావణబోయిన మమత కూతురి మాధవి( దీప్తి) తండ్రి లేనందున ఇంట్లో పరిస్థితి బాలేనందున పెళ్లి కూతురి తల్లి మరియు,కుటుంబ సభ్యులు టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ని కోరగా వెంటనే స్పందించి పెళ్లికి సంబంధించిన పుస్తె మట్టెలు స్వయంగా పెళ్లి కార్యక్రమంలో వచ్చి లింగంపేట్ మండల కేంద్రంలోని డీపీల్ గార్డెన్ లో పెళ్లి కార్యక్రమంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ సర్పంచ్ కౌడా రవి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, జూలూరి సుధాకర్, పిడుగు సాయి బాబా, బండారి శ్రీకాంత్, నర్సల్లా మహేష్,రాశేఖర్, సునీల్, నిరంజన్,పండు శ్రీకాంత్ ఉన్నారు.



# నాంపల్లి కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ సన్మానించడం రాజన్న సిరిసిల్ల జిల్ల వెల్ఫేర్ అసోసియేషన్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ టౌన్ అర్బన్ మండలం =వీూ ్రావీూ వెల్ఫేర్ అసోసియేషన్ 1శ్రీవేములవాడ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు నాంపల్లి కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ ఘనంగా సన్మానించడం జరిగింది మరియు రాజన్న సిరిసిల్ల జిల్ల వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగుల నరేందర్ జిల్లా ఉపాధ్యక్షులుగా వాసాల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వారికి కూడా ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వేములవాడ టౌన్ అర్బన్ మండల అధ్యక్ష కార్యదర్శులు మరియు సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# అంతరించిపోతున్న కుల చేతి వృత్తులతో ఉపాధి కరువై చితికి పోతున్న బీసీల బ్రతుకుల బాగుకై రేపటి బడ్జెట్లో పెద్దపీట వేయాలి

## - కొండ దేవయ్య పటేల్ గౌరవ అధ్యక్షులు

## - కనుమరుగౌతున్న కులవృత్తులు కూడు పెట్ట పోవడంతో,జీవనం అస్తవ్యస్తంగా మారి ఉర్లు విడిచి ఉపాధికై గల్ఫ్ బాట పడుచున్నారు!

## - పొలాస నరేందర్ ఇంచార్జీ ఉత్తర తెలంగాణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కుల వృత్తులవారు దర్జాగా బ్రతకాలన్న, పూర్వవైభవం రావాలన్న కార్పొరేషన్లకు నిధులు కేటాయించి ఆదరించాలి!

**ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

వేములవాడ రాజన్న దర్శనానికి విచ్చేసిన హైద్రాబాద్ నివాసి రామ్ మోహన్ గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం గారిని బీసీ నేతలు కొండ దేవయ్య పటేల్, పొలాస నరేందర్ ఇల్లందుల వెంకటేష్ తదితరులు శాలువాలతో ఘనంగా సత్కరించి రాజన్న చిత్ర పటాన్ని అందజేశారు.తదుపరి జరిగిన సమావేశంలో కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం మాట్లాడుతూ రేపు జరుగనున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రోజు రోజుకు అంతరించి పోతూ ఉపాధి కరువై జీవనోపాధి కష్టంగా మారి బ్రతుకే బరువై చితికి పోతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల చేతి వృత్తుల బాగుకై,కులవృత్తుల వారికి పూర్వ వైభవం వచ్చేలా,పూర్వంలా దర్జాగా బ్రతికేలా కుల చేతి వృత్తుల ఆదరణకు రేపటి బడ్జెట్లో పెద్ద పీట వేయాలని ప్రభుత్వాన్ని కొండ దేవయ్య కోరారు.బీసీ,ఎస్సీ,ఎస్టీ కులాల వారి కొరకు ఏర్పాటు చేయబడిన కార్పొరేషన్లకు,ఫెడరేషన్లకు పాలక వర్గాలను నియమించి,నిధులను కేటాయించి బీసీ,ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల,యువకుల,మహిళల సంక్షేమం ముందుకు సాగేలా,ఉపాదికై గల్ఫ్ బాట పట్టే వారిని నిరోధించాలని ప్రభుత్వాన్ని నరేందర్ కోరారు.ముద్దగౌని రామ్ మోహన్ గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం మాట్లాడుతూ బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని పూర్తి స్థాయిలో హామీలు నెరవేర్చాలని, అందుకు గాను రేపటి అసెంబ్లీ బడ్జెట్లో సరిపడు నిధులు కేటాయించాలని, ప్రభుత్వం రేపు అసెంబ్లీలో ప్రవేశపెట్టే బడ్జెట్ పై బీసీలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయవద్దని ప్రభుత్వానికి రామ్ మోహన్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.సమావేశంలో ఇల్లందుల వెంకటేష్ పట్టణ బీసీ సాధికారిత సంఘం ప్రధాన కార్యదర్శితో పాటు పలువురు బీసీ నేతలు పాల్గొన్నారు.

## పిల్లల భద్రతపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

### చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్

**చిట్యాల మార్చి 15 నీలగిరి వార్త**




పాఠశాలల్లో ఒంటిపూట బడులు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల భద్రత పట్ల తల్లిదండ్రులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ సూచించారు.వేసవి ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్నందున, పిల్లలు ఈత కోసం చెరువులు, కుంటలు వంటి నీటి వనరుల వద్దకు వెళ్లే ప్రమాదం ఉందని, ఈ పరిస్థితుల్లో తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై కచ్చితమైన నిఘా ఉంచాలని ఆయన కోరారు.అదేవిధంగా, మైనర్ పిల్లలకు ఎలాంటి పరిస్థితుల్లోనూ ద్విచక్ర వాహనాలు లేదా ఇతర వాహనాలు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ఒకవేళ మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే, నిబంధనల ప్రకారం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.పిల్లల భద్రతను నిరంతరం పర్యవేక్షించడం, వారికి సరైన మార్గనిర్దేశం చేయడం తల్లిదండ్రుల ప్రధాన బాధ్యత అని ఎస్ఐ గుర్తుచేశారు. విద్యార్థులు, వారి ఆరోగ్యం, భద్రతకు సంబంధించి తల్లిదండ్రులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని ఎస్ఐ సతీష్ విజ్ఞప్తి చేశారు

## తెలుగు నూతన సంవత్సర ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ

**కరీంనగర్ నీలగిరి వార్త**

తెలుగు నూతన సంవత్సరం 2026 ఉగాది క్యాలెండర్ ను ఆదివారం రోజున కరీంనగర్లో మేయర్ కోలగని శ్రీనివాస్ ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కరీంనగర్ విభాగ్ ప్రముక్ ఇప్ప లచ్చన్న మాట్లాడారు. సనాతన ధర్మములో ఈ క్యాలెండర్ కు మహోన్నతమైన ఉందని, ఆంగ్ల సంవత్సరం జనవరి నుండి కాకుండా ఉగాది నుండే నూతన సంవత్సర వ్యవహారాలు జరుగుతాయని తెలిపారు. ఈ క్యాలెండర్ ను కరీంనగర్ మేయర్ చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండ రమణారెడ్డి, జిల్లా ధర్మవరం నిధి ప్రముఖు లంబు సుధాకర్ రెడ్డి, అడ్వకేట్ కే ప్రభాకర్ , ఫుల్ టైమర్ శంకర్ , నరసయ్య , లక్ష్మీరాజ్యంతదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కాన్షీరాం 92వ జయంతి వేడుకలు

**చిట్యాల మార్చి 15 నీలగిరి వార్త**

చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జన్నే యుగేందర్ ఆధ్వర్యంలో మాన్యశ్రీ కాన్సిరాం 92వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి. అనంతరం తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం అందించుటకు అహర్నిశలు కృషి చేసి తన జీవితాన్ని అర్పించిన త్యాగశీలి మాన్యవర్ కాన్సీరామ్ గారని అన్నారు. రాజకీయ వేత్త సామాజిక సంస్కర్త సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకకు నెట్టి వేయబడిన అణిచివేయబడిన అన్ని కులాలను సంఘటితం చేసిన గొప్ప సంఘసంస్కర్త దిశాలి అని చెప్పారు బహుజన సమాజ్ పార్టీనీ స్థాపించి బహుజనులకు రాజ్యాధికారాన్ని అందించుటకు సైకిల్ పై తిరిగి ఉత్తర ప్రదేశ్ లో మాయావతిని ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాన్సిరాందే అని తెలిపారు. అలాగే భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎనలేని కృషి చేసిన మహా నాయకుడన్నారు. దళితులు రాజ్యాధికారం చేపడితేనే సమూచిత న్యాయం జరుగుతదని నమ్మినసిద్ధాంత కర్త అన్నారు. మహనీయులైన మహాత్మ జ్యోతిరావు పూలే చత్రపతి సాహు మహారాజ్ పెరియర్ రామస్వామి నాయకర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లిన గొప్ప నాయకుడు అని అన్నారు. కులాన్ని నిర్మూలిద్దాం బహుజన సమాజాన్ని స్థాపిద్దాం అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లారని చెప్పారు. ఆయన బహుజనులకు చేసిన సేవలు మరువలేనివి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల మాజీ అధ్యక్షులు సరిగొమ్ముల రాజేందర్ ధర్మ సమాజ్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పుల్ల అశోక్ అంబేద్కర్ సంఘం నాయకులు గురుకుంట్ల కిరణ్ పాముకుంట్ల చందర్ పుల్ల రాయ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు




# ఘనంగా మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు

### ప్రజా సేవలో ముందుండే నాయకుడు నామ: ఎమ్మెల్సీ తాత మధు

### ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు

**ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త మార్చి 15**

బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను ఆదివారం నాడు ఖమ్మం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తాత మధుసూదన్ కేక్ కట్ చేసి నామకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం తాత మధు మాట్లాడుతూ నామ నాగేశ్వరరావుకు జిల్లా పార్టీ తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గత మూడు దశాబ్దాలుగా ప్రజా సేవలో నామ చేసిన కృషిని కొనియాడారు. ప్రజా జీవితంలో మరింత సేవ చేస్తూ, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం, కేటీఆర్ నాయకత్వంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నామ జన్మదిన వేడుకలు శనివారం అర్ధరాత్రి నుంచే ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాత్రి 12 గంటలు దాటగానే కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తూ నామకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలు ప్రాంతాల్లో యువకులు భారీ కేక్‌లను కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరిపారు. అలాగే ఆదివారం ఉదయం నుంచే పలు దేవాలయాల్లో నామ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. అనంతరం నామ క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ, పగడాల నరేందర్, మాజీ సర్పంచ్ మెంటెం రామారావు ఆధ్వర్యంలో ఖమ్మం జీవన్ సంధ్య వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని ఖమ్మం, సత్తుపల్లి, పాలేరు, వైరా, మధిర, కొత్తగూడెం, అశ్వారావుపేట తదితర నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణాలు, మండలాలు, గ్రామాల్లో కేక్ కటింగ్ కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు చేపట్టారు. అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో పండ్లు, ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. అనాధ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. పేదలకు భోజనం అందించేందుకు పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వైరా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నామ పుట్టిన రోజు సందర్భంగా ఇఫ్తార్ విందు కూడా ఏర్పాటు చేశారు. నామ నాగేశ్వరరావు రాజకీయాల్లోకి రాకముందు నుంచే ప్రజా సేవలో ముందుండే వ్యక్తి అని అభిమానులు తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా పలువురు నాయకులు



స్మరించుకున్నారు. రాజకీయంగా మాత్రమే కాకుండా సామాజిక సేవలో కూడా నామ ముందుండి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన నాయకుడిగా నామ నాగేశ్వరరావు పేరు నిలిచిపోయిందని అభిమానులు అన్నారు. నామ నాగేశ్వరరావు ఆయురారోగ్యాలతో మరింత కాలం ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ అభిమానులు, శ్రేయోభిలాషులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ఖమ్మం నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, భాషాబోయిన వీరన్న, కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, తోట రామారావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, భాషాబోయిన వీరన్న, కనగాల వెంకట్రావు, నాయకులు బోజెడ్ల రాంమోహన్, పెనుగొండ ఏడుకొండలు, తన్నీరు రవి, ముత్యాల వెంకటఅప్పారావు, కోటి అనంతరాములు, బంకా మల్లయ్య, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, మందడపు వెంకటేశ్వరరావు, కోడె బాబు, కనగాల వెంకటేశ్వర్లు, నామ వెంకన్న, కొత్తపల్లి నాగార్జున, కోటేష్, బలుసు మురళి కృష్ణ, మహమ్మద్ రఫీ, మహిళా నాయకురాలు చిత్తారు ఇందుమతి, ఎమ్మెల్సీ తాత మధు పీఏ సుమంత్, మాజీ ఎంపీ నామ వ్యక్తిగత కార్యదర్శి గోపాళం నాగరాజు, యువ నాయకులు పాల్వంచ రాజేష్, తాళ్లూరి హరీష్ బాబు, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, పగడాల రవి, షారుఖ్, మునిగంటి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీఎస్టీల సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారించాలి

### ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచన..

### కరీంనగర్‌లో అధికారుల ఘన స్వాగతం శాలువాతో సత్కారం

**కరీంనగర్ నీలగిరి వార్త**

ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పని చేయాలని రాష్ట్ర ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. ఆదివారం ప్రైవేట్ కార్యక్రమం కోసం కరీంనగర్‌కు విచ్చేసిన ఆయనకు నగరంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద అధికారులు ఘన స్వాగతం పలికారు. ఇన్‌చార్జి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తిరుపతిరావు, జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి విజయపాల్ రెడ్డి, ఇన్‌చార్జి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దివాకర్ రావు తదితరులు బొకేలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటయ్య జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, అమలు చేస్తున్న పథకాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. అధికారులు బాధ్యతాయుతంగా పనిచేస్తూ పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.



## 54 డివిజన్లో ఘనంగా పోచమ్మ బోనాల వేడుక లు

**నీలగిరి వార్త**

కరీంనగర్ నగరపాలక సంస్థ 54 డివిజన్లో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. డివిజన్లోని మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారికి బోనాలు సమర్పించారు. బోనాల కార్యక్రమం డివిజన్ ప్రముఖులు సుంచు శ్రీనివాస్ (డిష్) . సుంచు అనిల్ , జెల్లీ కోటేష్ సుంచు అరవింద్ ,సుంచు మల్లయ్య సుంచు విద్యాసాగర్ ,వడ్లూరు శ్రీనివాస్. ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో 54 డివిజన్ కార్పొరేటర్ గొట్టిముక్కుల ఉమారాణి –వెంకటరమణ., కార్పొరేటర్ కల్లేపల్లి శారద. బాలరాజ్ లతోపాటు డివిజన్ ప్రజలు , మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.





## పెద్దపల్లి జిల్లా: గోదావరిఖని ప్రాంతంలో 19 గృహ గ్యాస్ సిలిండర్లు సీజ్, 7 హోటల్స్ పై కేసులు నమోదు

**పెద్దపల్లి, మార్చి 15 నీలగిరి వార్త**

గోదావరిఖని ప్రాంతంలోని వివిధ హోటల్స్ లో పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం తనిఖీలు నిర్వహించగా, 7 హోటల్స్ గృహ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అనుమతి లేకుండా వినియోగిస్తున్నట్టు గుర్తించబడింది. ఈ చర్యలలో మొత్తం 19 గృహ గ్యాస్ సిలిండర్లు సీజ్ చేయబడ్డాయి మరియు హోటల్స్ పై కేసులు నమోదు చేయడం జరిగింది. అదనపు కలెక్టర్ డి.వేణు ప్రకటనలో తెలిపినట్లుగా, ఈ తనిఖీలు భద్రతా, నియంత్రణ మరియు ప్రజల హక్కులను కాపాడే దిశలో నిర్వహించబడినవి. గృహ గ్యాస్ ను అనధికారికంగా వాణిజ్య అవసరాలకు ఉపయోగించడం చట్టవిరుద్ధమని, ఇలాంటి వినియోగం ప్రజలకు మరియు చట్టపరమైన సరఫరాకు సమస్యలు సృష్టించవచ్చని ఆయన వివరించారు. ఈ చర్యల ద్వారా ప్రజలకు గ్యాస్ సరఫరా పరిరక్షణలో కట్టుబాటు ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, స్థానిక హోటల్స్ కు సూచనలు ఇవ్వడం జరుగుతుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.



# ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**నీలగిరి వార్త ప్రతినిధి**


కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలో జనసేన పార్టీ 12సం పుష్కర కాలం పూర్తి చేసుకుని 13వ సంవత్సరం అడుగుపెడుతున్న సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు తో గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయండి అని ఆయన ముందుచూపుతో ఇచ్చిన ఆదేశాలతో పవన్కళ్యాణ్ పాండవ సేన వంతు బాధ్యతగా ఐ పంగిడి సెంటర్లో పార్టీ సింబల్ గ్లాసు గుర్తుతో స్థూపం ఏర్పాటు చేయటం జరిగింది, అలాగే జెండా ఎగుర వేయటం,వేసవి దృష్టిలో ఉంచుకుని చలివేంద్రం ఏర్పాటు మరియు కేక్ కటింగ్ చేయించటం జరిగింది. ఈ కార్యక్రమం లో జనసేనకొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జి టివి రామారావు సుంకర సత్తిబాబు,డేగల రాము, కొప్పాక విజయ్ కుమార్ పెరుగు పోతురాజు,జోన్న బాలకృష్ణ, మొదలైన వారు ముఖ్య అతిథిగా హాజరౌటం జరిగింది. ఈ కార్యక్రమం పవన్కళ్యాణ్ పాండవ సేన తో పాటు, కొవ్వూరు నియోజకవర్గం నుంచి వచ్చిన జనసెన నాయకులు వీర మహిళలు,అధిక సంఖ్యలో గ్రామస్థులు జనసైనికులు పాల్గోనటం పవన్ కళ్యాణ్ ఆశయాలను



సిద్ధాంతాలను తెలియచేస్తూ కూటమి ప్రభుత్వం పాలనలో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ పార్టీలో మేమంతా ఉన్నందుకు గర్వంగా ఉన్నాం అని చెప్పటం జరిగింది.

## జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమని కి డిఎన్ఎల్ ప్రసాద్ కి అభినందనలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరు జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా 1000 కు పైగా సభ్యత్వాలు నమోదు చేసిన కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామానికి చెందిన జనసేన నాయకుడు డిఎన్ఎల్ ప్రసాద్ కు విజయవాడ పార్టీ కార్యాలయం నుండి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ పార్టీ సభ్యత్వానికి ఉదయం నుండి సాయంత్రం వరకు ఇంటింటికి వెళ్లే సభ్యతాన్ని నమోదు చేస్తున్నానని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అడుగుజాడలో నడుస్తూ పార్టీలో అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని జనసేన సభ్యత్వం ఉన్నవారికి ఐదు లక్షల ప్రమాద బీమా సదుపాయం ఉంటుందని పార్టీ సభ్యత్వం నమోదు ద్వారా పార్టీ భావజాలం ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే కాలంలో నాయకత్వాన్ని తయారు చేయించడమేజనసేన లక్ష్యం అని ఇప్పటివరకు 1000కు పైగా పార్టీ సభ్యత్వాలు నమోదు చేయించానని మరిన్ని సభ్యత్వాలు చేయిస్తానని తెలియజేశారు. జనసేన సభ్యత్వం చేయించుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈనెల 17వ తారీకుతో సభ్యత నమోదు కార్యక్రమం ముగుస్తుందని ఎవరైనా చేయించుకుంటే తనను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## ప్రపంచ శాంతి కోరుతూ శీలలంకలో కొవ్వొత్తుల ర్యాలీ

**కాజులూరు, నీలగిరి వార్త ప్రతినిధి, మార్చి 15**

కాకినాడ జిల్లా కాజులూరు మండలం శీలలంక గ్రామంలో యుద్ధం వద్దు ప్రపంచ శాంతి వర్ధిల్లాలంటూ ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానికులు సెల్‌ఫోన్ లైట్లతో శాంతియుతంగా నిరసన తెలుపుతూ యుద్ధాలను నిలిపివేయాలంటు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లూరి రాజబాబు మాట్లాడుతూ ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా దాడులు ప్రజల శ్రేయస్సు కోసం కాకుండా ఆయిల్ నిక్షేపాలపై ఆధిపత్యం సాధించేందుకు జరుగుతున్నాయని ఆరోపించారు. యుద్ధం కారణంగా అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. పిల్లలు సైతం బాంబు దాడుల్లో ప్రాణాలు కోల్పోతున్న దృశ్యాలు ప్రపంచాన్ని కలచివేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రపంచంలో యుద్ధాలు జరుగడం వల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం మాత్రమే కాకుండా అనేక దేశాల్లో ధరల పెరుగుదల కూడా సంభవిస్తుందని ఆయన అన్నారు. ముఖ్యంగా ఇంధన ధరలు, రవాణా ఖర్చులు పెరిగి సామాన్య ప్రజలపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. ఒక దేశం మీద మరొక దేశం ఆధిపత్యం చెలాయించేందుకు యుద్ధాలు జరగడం దురదృష్టకరమని, ప్రపంచ దేశాలు ఈ విధానాన్ని ఖండించి శాంతి నెలకొల్పేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా భారత్ వంటి పెద్ద దేశం ప్రపంచ శాంతి కోసం ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శీలలంక యూత్ సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఘనంగా సత్తిబాబు పుట్టినరోజు వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**


కొవ్వూరు మండల జనసేన పార్టీ కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్యబాబు పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి సత్తిబాబు కి పర్యాటక శాఖ మంత్రి వర్యులుకందుల దుర్గేష్ రాష్ట్ర తెలుగుదేశం నాయకులు పెండ్యాల అచ్యుత రామయ్య( అచ్చిబాబు) సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా సత్తిబాబు కొవ్వూరు మదర్ థెరిస్సా చిల్డ్రన్ హాస్టల్లో పిల్లలకి భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ గంగుమల్ల స్వామిమైగాపుల బాలకృష్ణ జనసేనపార్టీ కొవ్వూరు మండల ప్రధానకార్యదర్శిమజ్జి శేఖర్ వేములూరు గ్రామ అధ్యక్షుడు పోలిశెట్టి శివటౌన్ నాయకులు కాపవరం జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో ఆదివారం గ్రామానికి చెందిన కొడవటి సూర్యకాంతంకి రు.29,903/- ,యింటి సతీష్ కి రు 20,732/-బొలిపో దుర్గ కి రు 24,001/-,గారపాటి సత్యనారాయణ కి రు 37,000/- సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా .మంజూరు చేయబడిన చెక్కులను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు పెండ్యాల అచ్యుత రామయ్య( అచ్చిబాబు) వారికి అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జనసేనలో చేరిన వైసిపి మహిళా నేతలు

**తాడేపల్లిగూడెం : మార్చి 15 నీలగిరి వార్త ప్రతినిధి**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు మహిళా నాయకులు, కార్యకర్తలు జనసేనలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం పట్టణం 20,21,22, వార్డు కి చెందిన వైసిపి మహిళానాయకులు, కార్యకర్తలు, దింటకుర్తి లీలావతి ఆధ్వర్యంలో జనసేన లో చేరారు. శాసన సభ్యులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ వారిని జనసేన పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున స్పందన లభిస్తుందని అన్నారు. ముఖ్యంగా మహిళలు పవన్ నిజాయితీకి, సమర్థ వంతమైన పనితీరుకి సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. జనసేన పార్టీలో ఎలాంటి తారతమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరికి సమాన ప్రాధాన్యం, గౌరవం ఉంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆదర్శవంతమైన, అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దటమే పవన్ లక్ష్యమని, ప్రతి ఒక్కరు ఆయనకు అండగా నిలవాలని కోరారు,పైడి వరలక్ష్మి, పొట్నూరి సూర్యకాంతం, కాత్యా యిని, అపర్ణ, మంగతాయారు, పద్మ, కోట లక్ష్మి, సునీత తదితరులు జనసేన లో చేరారు. ఈ కార్యక్రమంలో వర్తనపల్లి కాశి, వెజ్ రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి గ్రామస్థాయి నుంచి జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు సమిష్టిగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని జనసేన పార్టీ కొవ్వూరు నియోజవర్గ ఇన్చార్జ్ టీవీ రామారావు అన్నారు. తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామం లో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నాయకులు నామన చిన్న బూరయ్య అయ్యా కల్లూరి సుబ్రహ్మణ్యం, జనసేన పార్టీ నాయకులు అద్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమానికి కొవ్వూరు నియోజకవర్గ ఇన్చార్జి టీవీ రామారావు . కేక్ కటింగ్ చేసి, పార్టీ పథకాన్ని ఆవిష్కరించారు. టీవీ రామారావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నీతి నిజాయితీగల నాయకుడని బడుగు బలహీన వర్గాలకు ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా జనసేన పార్టీ స్థాపించారని తెలిపారు ఈ కార్యక్రమంలో కోడి శంకర్ గంటా శీను ముప్పనపల్లి వీరబాబు సిద్ధంశెట్టి స్వామి నాయుడు దాయన సుబ్బారావు బదనాల సూరిబాబు జువాది మణి జువాది నాగేంద్ర విజయభాస్కర్ ముప్పనపల్లి మణి పి మణి వీర మహిళ పీ వెంకటలక్ష్మి ఎన్డీయే కూటమి పాల్గొన్నారు.



## విద్యతోపాటు ఉద్యోగం కల్పించడమే మా లక్ష్యం..

### - శ్రీ వాసవి డిగ్రీ కాలేజ్ చైర్మన్ రమణారావు

**తాడేపల్లిగూడెం మార్చి 15 నీలగిరి వార్త ప్రతినిధి**

విద్యతోపాటు ఉద్యోగం కల్పించడమే మా లక్ష్యమని వాసవి డిగ్రీ కాలేజ్ చైర్మన్ రమణ రావు తెలిపారు. ఆదివారం వాసవి డిగ్రీ కాలేజీ నందు వికాస్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ను నిర్వహించారు. ఈ జాబ్ మేళా నందు 13 మల్టీ నేషనల్ కంపెనీలు పాల్గొన్నాయి. ఇంటర్వ్యూలో వాసవి డిగ్రీ కాలేజ్ విద్యార్థులతో పాటు ఇతర డిగ్రీ కాలేజీ విద్యార్థులు కూడా హాజరైనట్లు రమణారావు తెలిపారు. ఇంటర్వ్యూలో పాల్గొన్న విద్యార్థులు సుమారు 71 మంది సెలెక్ట్ అయినట్టు తెలిపారు, సెలెక్ట్ అయిన విద్యార్థులకు కాలేజీ యాజమాన్యం మరియు కంపెనీల ప్రతినిధులు ఆధ్వర్యంలో అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇచ్చారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ డిగ్రీ పట్టా తో పాటు అపాయింట్మెంట్ ఆర్డర్ తీసుకునేలాగా వాసవి డిగ్రీ కాలేజీ విద్యార్థులను తీర్చిదిద్దుతుందని తెలిపారు. వాసవి డిగ్రీ కాలేజ్ పూర్వ విద్యార్థి హెచ్ఆర గా వచ్చి పలువురుని రిక్రూట్ చేసుకున్నందుకు చాలా సంతోషపడ్డాను అని ఆయన తెలిపారు. ప్రిన్సిపల్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో అవసరమైన స్కిల్స్ ఉంటే ఉద్యోగాలు దొరకడం చాలా సులువు అని తెలిపారు. చదువుకుంటూనే స్కిల్స్ పై అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కాలేజీ యాజమాన్యం, సిబ్బంది, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్మికులకు సామాగ్రి పంపిణి

### - సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ

**బయ్యారం నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 15.**

బయ్యారం మండలం జగ్గుతండ గ్రామపంచాయతీకీ చెందిన పారిశుధ్య కార్మికులకు కావలసిన సామాగ్రిని సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ,ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి ఆదివారం అందజేశారు. జగ్గుతండా గ్రామ పంచాయతీని పరిశుభ్రంగా ఉంచి ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను ఈ సందర్భంగా సర్పంచ్,ఉపసర్పంచ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే పంచాయతీ సిబ్బంది అందరికీ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మక్కల దుర్గారావు,వైద్య సిబ్బంది,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.